ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక




ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 29 మార్చి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 12 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

డీఏ 2% పెంపు పెన్షనర్లకు డీఆర్ కూడా.. కేంద్ర క్యాబినెట్ నిర్ణయం
ఖరీఫ్‌లో ఫాస్పేట్, పొటాష్ ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ
నాన్-సెమీకండక్టర్ పరికరాల కోసం 22,919 కోట్లతో పీఎల్ఐ స్కీం



# మయన్మార్‌లో మృత్యుఘోష..

## భారీ భూకంపంలో 144 మంది మృతి




నైఫిడో: మయన్మార్ శుక్రవారంనాడు భారీ కంపాలతో చిగురులాటుగా వణికిపోయింది. 12 సెకెండ్ల వ్యవధిలో రెండు భారీ భూకంపాలు సంభవించడంతో అపార జననష్టం సంభవించింది. 144 మంది మృత్యువాత పడగా, 730 మందికి పైగా గాయపడినట్టు మయన్మార్ మిలటరీ ప్రభుత్వం ప్రకటించింది. భవనాల శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు జరుగుతుండంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. లెక్కకు మిక్కిలిగా భవనాలు నేలమట్టం కావడం, ఆకాశహర్మ్యాలు, వంతెనలు కుప్పకూలినట్టు ఫోటోలు, వీడియోలు వెలుగుచూస్తుండగా నష్టం పెద్దఎత్తున్నే జరిగి ఉండవచ్చనే కథనాలు వెలువడుతున్నాయి. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.7గా నమోదు కాగా, మయన్మార్‌లోని రెండవ అతిపెద్ద నగరమైన మాండలే సమీపంలో భూకంప నమోదు కేంద్రాన్ని గుర్తించారు. తొలి భూకంపం సంభవించిన సెకన్లలోనే 6.4 తీవ్రతతో మరో భూకంపం సంభవించడంతో మరింత తీవ్రనష్టం జరిగినట్టు అధికారులు చెబుతున్నారు. మాండలేలోని రోడ్లు భారీ ఎత్తున పగుళ్లు తీయడం, హైవేలు తీవ్రంగా దెబ్బతినడం, వంతెనలు కుప్పకూలడంతో రెస్క్యూ ఆపరేషన్లకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. భూకంప తాకిడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో క్షతగ్రాతుల తక్షణ చికిత్స కోసం అవసరమైన బ్లడ్‌కు తీవ్ర కొరత ఏర్పడిందంటూ వార్తలు వస్తున్నాయి. తొలుత మయన్మార్‌లో భూకంప తీవ్రతగా 20 మంది వరకూ మృతి చెందినట్టు మీడియా కథనాలు వచ్చినప్పటికీ అనేక భవనాలు

## ఎల్ఆర్ఎస్' రాయితీ

# గడువు పెంపు!?

ఎల్లుండితో ముగియనున్న గడువు
దరఖాస్తుదారుల విజ్ఞప్తుల నేపథ్యంలో ఏప్రిల్ నెలాఖరు దాకా పెంచాలని సర్కారు యోచన!
గత 15 రోజుల్లో రూ.950 కోట్ల ఆదాయం
31లోపు మరో 500 కోట్లు వస్తుందని అంచనా




**హైదరాబాద్, మార్చి 28 (అక్షరం న్యూస్):**

లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు ఈ నెల 31తో ముగియనుంది. తొలుత నత్తనడకన సాగిన ఈ ప్రక్రియ.. రుసుములో 25% రాయితీ ఇవ్వడంతో ఊపందుకుంది. అయితే గడువు దగ్గరపడడంతో దరఖాస్తుదారులు క్యూ కడుతున్నారు. రాయితీ గడువును నెల రోజుల పాటు పొడిగించాలని కోరుతున్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనూ కొందరు ఎమ్మెల్యేలు ఎల్ఆర్ఎస్ గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల విషయంలో మహబూబ్‌నగర్ జిల్లా నుంచి మంచి స్పందన వచ్చింది.



# 3.15 కోట్ల మందికి సన్నబియ్యం

రేపు హుజూర్‌నగర్‌లో ప్రారంభం
కొత్తగా 30 లక్షల మంది లబ్ధిదారులు
సన్నబియ్యంతో పాటు కొత్త కార్డులిస్తాం
కార్డులపై ప్రధాని బొమ్మ వేయాలన్న ప్రతిపాదన రాలేదు.. వస్తే పరిశీలిస్తాం
రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, మార్చి 28 (అక్షరం న్యూస్):**
ఉగాది పండుగ నుంచి రాష్ట్రంలో ఉన్న 3 కోట్ల 15 లక్షల మంది ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర జనాభాలో 80-84 శాతం మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. దేశంలో ఇదో విప్లవాత్మక సంక్షేమ పథకమని, ఇంతకంటే అద్భుతమైన పథకం ఏదీ లేదని చెప్పారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఆదివారం హుజూర్‌నగర్‌లో

## బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు

# తక్షణమే చెల్లింపులు

స్థలం లేని అర్హులకు 'డబుల్ ఇండ్లు'
జూన్ చివరి నాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పూర్తవ్వాలి: పొంగులేటి



**హైదరాబాద్, మార్చి 28 (అక్షరం న్యూస్):**
ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు జరపాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలు, పలు అంశాలపై జిల్లా మంత్రులు

# పాపం.. పిల్లలు..

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ముగ్గురి మృతి
రాత్రి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసిన పిల్లలు
ఆస్పత్రిలో చికిత్స.. అప్పటికే పిల్లల మృతి
దారుణానికి విషాహారమే కారణం?
భర్తతో గొడవల నేపథ్యంలో పిల్లలతో కలిసి చనిపోవాలనుకుందని ఊహాగానాలు
భర్తపనేనని బాధితురాలి తరపు బంధువుల ఆరోపణ



## అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో

# రేవంత్‌రెడ్డికి 28వ స్థానం



**ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా-2025లో నిరుటితో పోలిస్తే 11 స్థానాలు పైకి చేరుకున్న ముఖ్యమంత్రి**
**విధానపరమైన కీలక నిర్ణయాలతోనే గుర్తింపు!**
**అగ్రస్థానంలో ప్రధాని నరేంద్ర మోదీ.. 9వ స్థానంలో రాహుల్**
**ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబుకు 14వ స్థానం**

**హైదరాబాద్, మార్చి 28 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దేశంలోని అత్యంత శక్తిమంతమైన వ్యక్తుల జాబితాలో తన స్థానాన్ని మెరుగుపర్చుకున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ సారి ఏకంగా 11 స్థానాలు ఎగబాకారు. దేశంలోని వివిధ రంగాల్లో అత్యంత శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో

# కేంద్ర ఉద్యోగులకు శుభవార్త

న్యూఢిల్లీ, మార్చి 28: కేంద్ర మంత్రివర్గం కేంద్ర ప్రభుత్వోద్యోగులకు, పెన్షనర్లకు శుభవార్త ప్రకటించింది. వారికి కరువు భత్యం (డీఏ), డిఏఫ్‌లను రెండు శాతం పెంచే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన శుక్రవారం సమావేశమైన కేంద్ర కేబినెట్ దీనితో పాటు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని రైల్వే, సమాచార,ప్రసార శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగులు, పెన్షనర్ల మౌలిక వేతనం/పింఛనులో డీఏ, డీఆర్ 53 శాతంగా ఉన్నాయని.. ఇప్పుడవి 55 శాతానికి పెరిగినట్లు చెప్పారు. ఏడో వేతన సంఘం సిఫారసుల ఆధారంగా.. ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. ఈ ఏడాది జనవరి 1 నుంచి పెంపు అమల్లోకి వస్తుంది. దీనివల్ల 48.66 లక్షల మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు, 66.55 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని తెలిపారు.

ఎనిమిదో వేతన కమిషన్ ఏర్పాటుకోసం ఎదురుచూస్తున్న వీరికి ఇప్పుడు వేతనాలు, పెన్షన్లు పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అలాగే ఈ పెంపు కారణంగా కేంద్ర ఖజానాపై ఏటా రూ.6,614.04 కోట్ల భారం పడుతుందని మంత్రి చెప్పారు. కాగా.. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఫాస్ఫేట్, పొటాషియం ఎరువులపై రూ.37,216 కోట్ల సబ్సిడీ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. డీఏపీ ఎరువుల ప్రస్తుత రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయి. రూ.22,919 కోట్లతో నాన్-సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ పరికరాలకు ఉత్పాదక ఆధారిత రాయితీ (పీఎల్ఐ) స్కీంను కూడా మంత్రివర్గం ఆమోదించింది. ఈ పరిశ్రమ ఎంతకాలంగానో ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తోందని, ఈ ప్యాకేజీ ఆరేళ్లు అమల్లో ఉంటుందని వైష్ణవ్ చెప్పారు. బిహార్లో అత్యంత కీలకమైన కోసీ మేచీ అంతర్గత అనుసంధాన ప్రాజెక్టును కూడా కేబినెట్ ఆమోదించింది. ప్రధానమంత్రి కృషి సించయీ యోజన-సత్వర సాగునీటి లబ్ధి పథకం (ఏఐబీపీ) కింద దీనికి ఆర్థిక సాయం అందించనున్నారు.

ఈ పథకం అంచనా వ్యయం రూ.6,282.32 కోట్లు కాగా.. కేంద్రం బిహార్‌కు రూ.3,652.56 కోట్లు అందిస్తుంది. సాగునీరు, వరద నిర్వహణ కోసం ఇప్పుడున్న తూర్పు కోసి ప్రధాన కాలువను ఆధునికీకరించి.. కోసి నదిలో మిగులు జలాలను మహానంద బేసిన్‌లో సాగునీటి అవసరాలకు మళ్లించడం దీని ప్రధానోద్దేశం. ఈ ప్రాజెక్టుపై ఇప్పటికే నేపాల్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు వైష్ణవ్ వెల్లడించారు. 2029నాటికి పథకం పూర్తవుతుందని, అరారియా, పూర్ణియా, కిషన్‌గంజ్, కతిహార్ జిల్లాల్లో 2.10 లక్షల హెక్టార్లకు అదనంగా సాగునీరు అందుతుందని చెప్పారు. డీఏ బకాయిలు ఏప్రిల్ వేతనంలో! పెరిగిన డీఏ/డీఆర్ బకాయిలను ఏప్రిల్ నెల వేతనంతో కలిపి అందిస్తారు. డీఏ పెంపుతో ఉద్యోగుల వేతనాలు పెరగనున్నాయి. ఉదాహరణకు.. రూ.18 వేల మౌలిక వేతనం కలిగిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగికి (ఈ ఏడాది జనవరి 1 నుంచి) ఇక ప్రతి నెలా రూ.360 పెరుగుతుంది. 18 వేల మౌలిక వేతనం, నెలనెలా రూ.30 వేల జీతం పొందుతున్న ఉద్యోగికి ఇక డీఏ కింద రూ.9,900 అందుతుంది.

# 3.15 కోట్ల మందికి సన్నబియ్యం

ఈ పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులున్నాయని.. కొత్త మరో 10 లక్షలు కార్డులు పెరుగుతాయని, మొత్తం కోటి కార్డులు అవుతాయని చెప్పారు. లబ్ధిదారుల సంఖ్య ప్రస్తుతం 2.85 కోట్లు ఉండగా.. మరో 30 లక్షల మంది పెరుగుతారని, మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3.15 కోట్లకు చేరుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున నెలవారీ కోటా పంపిణీ చేస్తామన్నారు. భవిష్యత్తులో ఇతర నిత్యావసర వస్తువులు కూడా పంపిణీ చేయాలనే ఆలోచనతో ఉన్నామని, ఏయే వస్తువులు ఇవ్వాలి? ఎంత పరిమాణంలో ఇవ్వాలనే దానిపై ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఆహార భద్రత చట్టం కింద బియ్యం పంపిణీ పథకానికి కేంద్ర ప్రభుత్వం రూ.5,489 కోట్లు వెచ్చిస్తోందని, రాష్ట్రం రూ.8,033 కోట్లు కలిపి ఏడాదికి రూ.13,522 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఉత్తమ్ వివరించారు.

ఇష్టం వచ్చిన చోట బియ్యం తీసుకోవచ్చు

రాష్ట్రంలో రేషన్‌కార్డులు ఎక్కడ ఉన్నా.. లబ్ధిదారులు తమకు ఇష్టం వచ్చిన చోట బియ్యం తీసుకోవచ్చున్నారు. సన్నధాన్యం సాగును ప్రోత్సహించామని, రూ.2,300 ఎమ్మెస్పీ ఉంటే.. క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి.. రూ.2,800 చొప్పున సన్నాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. 4.41 లక్షల మంది రైతులకు రూ.1,200 కోట్ల బోనస్ చెల్లించామన్నారు. రాష్ట్రంలో వానాకాలం, యాసంగిలో కలిపి సన్నధాన్యం సమృద్ధిగా ఉత్పత్తి అవుతుందని చెప్పారు. సన్నబియ్యంతోపాటు కొత్త రేషన్ కార్డులు కూడా పంపిణీ చేస్తామన్నారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు మూడు రంగులతో ఉన్న కార్డులు, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న కుటుంబాలకు (ఏపీఎల్) ఆకుపచ్చ రంగు కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు. రేషన్ కార్డులు స్మార్ట్ కార్డుల రూపంలో ఉంటాయన్నారు. కార్డుల ముద్రణ ప్రారంభం అవుతోందని, ఏప్రిల్‌లో లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పారు. ఏప్రిల్ కోటా బియ్యం పంపిణీ చేసేనాటికి కొత్త కార్డులు చేతికి అందకపోయినా.. లబ్ధిదారుల జాబితాలో ఉన్న పేర్ల ఆధారంగా బియ్యం పంపిణీ చేస్తామని ఉత్తమ్ వెల్లడించారు. గరీబ్ కల్యాణ్ యోజన కింద కేటాయిస్తున్న బడ్జెట్‌లో సన్నబియ్యం పథకానికిగాను అదనపు నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని సీఎం రేవంత్, తాను కలిసి విజ్ఞప్తి చేయగా.. సానుకూలత వ్యక్తంచేసినట్లు తెలిపారు. రేషన్ కార్డులపై ప్రధానమంత్రి బొమ్మ వేయాలనే ప్రతిపాదన రాలేదని, వస్తే పరిశీలిస్తామని చెప్పారు. కాగా, శుక్రవారం ఆయన హుజూర్‌నగర్‌లో సీఎం రేవంత్ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. సుమారు 50వేల మందితో బహిరంగ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు.

# పాపం.. పిల్లలు..

అమీన్‌పూర్, తలకొండపల్లి, మార్చి 28(అక్షరం న్యూస్):
ఆ దంపతులకు పదేళ్లలోపు వయసున్న ముగ్గురు పిల్లలున్నారు. రాత్రి చిన్నారులతో కలిసి భోజనం చేసి పడుకున్నారు. తెల్లవారుజామున భార్య కడుపునొప్పి భరించలేక హాహాకారులు చేయగా.. పడుకున్న ముగ్గురు పిల్లలు పడుకున్నట్లుగానే చనిపోయి ఉన్నారు. భర్తకు ఎలాంటి హానీ జరగలేదు. అతడే భార్యను చికిత్స కోసం ఆస్పత్రికి తరలించాడు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో ఈ ఘటన జరిగింది. ముగ్గురు పిల్లల మృతికి, తల్లి తీవ్ర అస్వస్థతకు విషాహారమే కారణమా? పిల్లలతో కలిసి తల్లి ఆత్మహత్య చేసుకోవాలనుకుందా? లేదంటే.. ఈ ఘటనలో భర్త ప్రమేయం ఉందా? కొన్నాళ్లుగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండటంతో ఘటనపై ఇలా తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మెదక్‌పల్లికి చెందిన అవురిచింతల చెన్నయ్య ఉపాధి కోసం 20 ఏళ్ల క్రితం హైదరాబాద్ వెళ్లాడు. మొదటి భార్య చనిపోవడంతో 2005లో రజితను రెండో వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు సాయికృష్ణ (12), గౌతమ్ (8), మధుప్రియ (10) సంతానం. ఈ కుటుంబం అమీన్‌పూర్ రాఘవేంద్రకాలనీలోని అద్దె ఇంట్లో ఉంటోంది. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తుండగా, రజిత ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేస్తోంది. అయితే రజితపై అనుమానం పెట్టుకున్న చెన్నయ్య ఆమెతో తరచూ గొడవ పడేవాడు. అతడి వేధింపులు భరించలేక ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది.

పెద్దలు నచ్చజెప్పడంతో చెన్నయ్య, రజిత మళ్లీ ఒక గూటికింద చేరారు. భర్త తనను మళ్లీ వేధిస్తే.. పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకుంటానని అప్పట్లోనే రజిత హెచ్చరించినట్లు తెలిసింది. గురువారం రాత్రి 8 గంటలకు చెన్నయ్య, రజిత.. పిల్లలతో కలిసి భోజనం చేశారు. రజిత, పిల్లలు పెరుగన్నం తినగా, చెన్నయ్య పప్పుతో భోజనం చేశాడు. అనంతరం వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్‌ను తీసుకుని చెన్నయ్య చందానగర్ వెళ్లి, రాత్రి 11గంటలకు ఇంటికి వచ్చి పడుకున్నాడు. తెల్లవారు జామున 3 గంటలకు రజిత కడుపునొప్పి అంటూ నిద్రలేచి.. బిగ్గరగా రోదించడంతో చెన్నయ్య, ఇరుగుపొరుగు వారి సహకారంతో ఆమెను ఆస్పత్రికి తరలించాడు. అయితే.. ఇంట్లో అప్పటికే ముగ్గురు పిల్లలు నిద్రలోనే ప్రాణాలు విడిచారు. ఇంట్లో పెరుగన్నం, ఇతర ఆహార పదార్థాలను క్లూస్ టీం సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపింది. నివేదిక వచ్చాక.. వాస్తవాలు తెలుస్తాయని, తల్లిదండ్రుల్లో ఎవరు దారుణానికి పాల్పడ్డారనేది విచారణలో తేలాల్సి ఉందన్నారు. రజిత తల్లిదండ్రులు, బంధువులు చెన్నయ్యపైనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ చెప్పారు. ఆ రోజు రాత్రి చెన్నయ్య పెరుగన్నం తినకపోవడంపైనా, రాత్రి పదకొండింటికి ఇంటికొచ్చి నురగలు కక్కుకున్న స్థితిలో విగతజీవులుగా పడివున్న పిల్లలను గమనించకుండానే నిద్రకు ఉపక్రమించడంపైనా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చెన్నయ్యను పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు.

## అత్యంత శక్తిమంతమైన భారతీయుల జాబితాలో

# రేవంత్‌రెడ్డికి 28వ స్థానం

ఇండియన్ ఎక్స్‌ప్రెస్-2025' జాబితాను విడుదల చేసింది. ఇందులో సీఎం రేవంత్‌రెడ్డికి 28వ స్థానం దక్కింది. గత ఏడాది ఈ జాబితాలో ఆయన 39వ స్థానంలో నిలిచారు. జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ అగ్రస్థానంలో నిలిచారు. నిరుడూ ఆయన నంబర్ వన్‌గానే ఉన్నారు. రెండో స్థానంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మూడో స్థానంలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ నిలిచారు. తర్వాత (పది స్థానాల్లో) వరసగా ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్వినీ వైష్ణవ్, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రముఖ పారిశ్రామికవేత్త ముకేశ్ అంబానీ ఉన్నారు. 100 మంది జాబితాలో దేశంలోని రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఉన్నా రు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్ర భుత్వం ఏర్పాటైన తర్వాత పాలనలో తీసుకొచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలతో సీఎం రేవంత్‌రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో దేశ రాజకీయాల్లో చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాల తో ఆయన ర్యాంకు ఈ సారి బాగా మెరుగుపడింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యాలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్‌ను కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. ఇక ఈ జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు 14 స్థానంలో నిలిచారు. ఆయనకు ఈ ఏడాది కొత్తగా జాబితాలో చోటు దక్కడం గమనార్హం. ఈ సారి సినీ నటుడు అల్లు అర్జున్‌కూ చోటు దక్కింది. ఆయన 92వ స్థానంలో నిలిచారు.

విధానపరమైన నిర్ణయాలతో..

రైతు కుటుంబాలకు రూ.21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రో ల్ బంకులు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం వంటి అనేక నిర్ణయాలు రేవంత్‌రెడ్డికి ఆదరణ పెరగడానికి కారణమయ్యాయి. కాగా, పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే అత్యంత శక్తిమంతుల జాబితా-2025లో సీఎం రేవంత్ 28వ స్థానంలో నిలిచారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపు తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచినట్లయిందని పేర్కొన్నారు.

## బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు

# తక్షణమే చెల్లింపులు

సీతక్క, కొండా సురేఖతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని, కలెక్టర్లందరూ ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని సూచించారు.

బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను సంబంధిత అధికారులకు పంపితే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలన్నారు. నిర్మాణం పూర్తికాని ఇళ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకురాకపోతే లబ్ధిదారులకే అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# మయన్మార్‌లో మృత్యుఘోష..

ఊగిపోవడం, క్షణాల్లో కుప్పకూలడంతో జనం భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. నిర్మాణంలో ఉన్న 33 అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలిపోవడంతో కార్మికులు పరుగులు పెట్టారు. శిథిలాల కింద పలువురు కార్మికులు చిక్కుకుపోయిట్టు కథనాలు వచ్చాయి.

ఆదుకుంటున్నామన్న మోదీ.. భారత్ ఎమర్జెన్సీ హెల్ప్‌లైన్

మయన్మార్, థాయ్‌లాండ్‌లో భారీ భూకంపంపై భారత్ వెంటనే స్పందించింది. రెండు దేశాలకు అవసరమని సాయం అందజేస్తామని భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. ప్రతి ఒక్కరి భద్రత సంక్షేమ కోసం ప్రార్థిస్తున్నట్టు మోదీ ట్వీట్ చేశారు. అన్ని విధాలా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉండాలని అధికారులను కోరినట్టు ఆయన పేర్కొన్నారు. మయన్మార్, థాయిలాండ్ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపాల్సిందిగా విదేశాంగ శాఖను కోరామని తెలిపారు. థాయ్‌లాండ్‌లోనూ భూకంపంతో 8 మంది మరణించినట్టు అధికారులు ప్రకటించారు. అయితే, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. కాగా, థాయ్‌లాండ్‌లోని భారత ఎంబసీ హెల్త్‌లైన్ ఏర్పాటు చేసింది. o66 618819218 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని కోరింది.

## ఎల్ఆర్ఎస్' రాయితీ

# గడువు పెంపు!?

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఏప్రిల్ నెలాఖరు వరకు రాయితీ గడువు పెంచాలని సభలో ప్రభుత్వాన్ని కోరారు. దరఖాస్తుదారులు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం గడువు పెంచే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఏప్రిల్ నెలాఖరు వరకు పెంచే అవకాశం ఉన్నట్లు సమాచారం. 2020లో ఎల్ఆర్ఎస్ కింద 25.68 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా 20 లక్షల మందికి రుసుము చెల్లించాలంటూ లేఖలు పంపారు.

పెద్దగా స్పందన లేకపోవడంతో ప్రభుత్వం 25 శాతం రాయితీ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ నెల 31 వరకు రాయితీ పథకం అమల్లో ఉందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్ని జిల్లాల్లో దరఖాస్తుదారులకు సమాచారం పంపారు. తొలుత కొన్ని ఇబ్బందులు ఎదురైనా.. రెండు వారాల నుంచి ఫీజు చెల్లించడానికి వచ్చే దరఖాస్తుదారుల సంఖ్య గణనీయంగా పెరిగిందని డీటీసీపీ దేవేందర్‌రెడ్డి చెప్పారు. నాలుగేళ్లలో ఎల్ఆర్ఎస్ కింద రూ.112 కోట్లు చెల్లిస్తే.. గత 15 రోజుల్లో 2.80 లక్షల మంది రూ.950 కోట్ల రుసుము చెల్లించారు. 31 వరకు మరో రూ.500 కోట్లకు పైగా రావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఎదురైన సాంకేతిక సమస్యలను అధిగమించడంతో రానున్న రెండు రోజుల్లో ఈ ప్రక్రియ మరింత వేగిరమయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్ ఆఖరు వరకు రా యితీ పొడిగిస్తే మరింత మందికి లబ్ధి చేకూరే అవకాశం ఉన్నందున ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నారు.

# సులభతర వాణిజ్య విధానం భేష్: కేంద్ర బృందం

### అభివృద్ధికి ఆటంకంగా అటవీ చట్టాలు: సీఎస్



హైదరాబాద్, మార్చి 28
రాష్ట్ర ప్రభుత్వ సులభతర వాణిజ్య విధానాని(ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస)కి కేంద్ర బృందం కితాబిచ్చింది. కేంద్ర పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ(డీపీఐఐటీ) ఉన్నతాధికారి సుకృతి లిఖి నేతృత్వంలో అధికారుల బృందం శుక్రవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో భేటీ అయింది. ఈ సందర్భంగా ఈవోడీబీపై చర్చించారు. సులభతర వాణిజ్య విధానాన్ని అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎస్ వారికి వివరించారు. రాబోయే రోజుల్లో వేగవంతమైన వాణిజ్య, వ్యాపార అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని సృష్టిస్తున్నామన్నారు. ఇప్పటికే సంస్కరణలు చేపట్టామన్నారు. వాణిజ్య భవనాలకు త్వరితగతిన అనుమతులివ్వడానికి 'బిల్డ్ నౌ', ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించామని, భూసమస్యల పరిష్కారానికి 'భూభారతి' వ్యవస్థను తీసుకొచ్చామని వివరించారు. కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అటవీ, వన్యప్రాణుల చట్టాల అనుమతులు సకాలంలో లభించడం లేదని, దాంతో అభివృద్ధికి ఆటంకమేర్పడుతుందని సీఎస్ కేంద్ర బృందానికి వివరించారు. ఈవోడీబీలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని, రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రధా న సంస్కరణలు, కార్యక్రమాలు బాగున్నాయని సుకృతి లిఖి కితాబిచ్చారు.

# రాష్ట్రంలో హెన్‌కిన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్

**రూ.2,500 కోట్ల పెట్టుబడులకు సిద్ధం**
**తక్షణం వెయ్యి ఉద్యోగాలు**
**వచ్చే మూడేళ్లలో మూడు వేల మందికి ఉపాధి**
**ముఖ్యమంత్రి రేవంత్‌తో సంస్థ ప్రతినిధులు భేటీ**

హైదరాబాద్, మార్చి 28 : అమెరికాకు చెందిన బీర్ల తయారీ సంస్థ హెన్‌కిన్ ఎన్‌వి.. రూ.2 వేల కోట్ల నుంచి రూ.2,500 కోట్ల పెట్టుబడితో హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ కేంద్రాన్ని (జీసీసీ) నెలకొల్పేందుకు సిద్ధమైంది. ఈమేరకు.. సంస్థ ముఖ్య ప్రతినిధులు జాకోవానదర్ లిన్‌డెన్, వివేక్ గుప్తా, గరిమా సింగ్ తదితరులు సీఎంరేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. జీసీసీ ఏర్పాటుతో తక్షణం 1000 మందికి.. వచ్చే మూడేళ్లలో 3000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి కల్పించవచ్చని వెల్లడించారు. వారి ప్రతిపాదనపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. అమెరికాలో హెన్‌కిన్ పేరుతో వ్యాపారం చేస్తున్న ఈ సంస్థ.. భారతదేశంలో యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) పేరిట తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ సంస్థ ఆర్థిక ఇబ్బందులు సహా పలు సమస్యలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో.. హెన్‌కిన్ సంస్థ 2021లో డెట్ రికవరీ ట్రైబ్యునల్ నుంచి ఆ కంపెనీలో మాల్యాకు చెందిన 15 శాతం వాటాలను కొనుగోలు చేసి, మొత్తం 61.5 శాతం వాటాతో దాన్ని తన నియంత్రణలోకి తీసుకుంది. నాటి నుంచి యూబీఎల్ పేరుతోనే భారత్‌లో తన వ్యాపారాలను సాగిస్తోంది.

తెలంగాణలో ఈ సంస్థ ఇప్పటికే రూ.650 కోట్ల పెట్టుబడులు పెట్టి.. బీర్లను ఉత్పత్తి చేస్తోంది. ఈ సంస్థకు దేశవ్యాప్తంగా ఉన్న 32కుపైగా ఉత్పత్తి కేంద్రాల్లో రెండు పెద్ద కేంద్రాలు మన రాష్ట్రంలోనే ఉన్నాయి. వాటి ద్వారా 900 మందికిపైగా ప్రత్యక్షంగా, 5000 మందికిపైగా పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. రాష్ట్రంలో ఏడాదికి రూ.5 వేల కోట్లకు పైగా ఎక్సైజ్ డ్యూటీ చెల్లిస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎసఆర్)లో భాగంగా గడిచిన 5-6ఏళ్లలో రూ.5.5 కోట్లను ఖర్చు చేసింది. ఈ నేపథ్యంలోనే.. ఇటీవల నిర్వహించిన హెన్‌కిన్ బోర్డు సమావేశంలో జీసీసీని తెలంగాణలో స్థాపించాలనే నిర్ణయం తీసుకున్నారు. చక్కటి మౌలిక వసతులు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఉండడంతో.. గోల్డ్‌మెన్ శాష్, ఫెడెక్స్, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సహా పలు సంస్థలు హైదరాబాద్‌లో జీసీసీలను స్థాపించాయి. మెక్‌డోనాల్డ్స్, మారియట్ కూడా ఇక్కడ జీసీసీల ఏర్పాటుకు సిద్ధమవుతున్నాయి. ఆ కోవలోనే హెన్‌కిన్ కూడా ఇక్కడ జీసీసీ ఏర్పాటుకు ఆసక్తి చూపుతోంది.



# మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం.

ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న 'ఇఫ్తార్'.
సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం.
రంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలి.
కొత్తగూడెం క్లబ్బు లో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత.
ఉల్లాసంగా ఇఫ్తార్ విందు..పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ .
కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.









**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 28/అక్షరం న్యూస్ -**

మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బు లో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండల స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య రాగద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజీజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# వైరా విశాల సహకార పరపతి సంఘ సభ్యులకు 6.19 కోట్ల రుణమాఫీ ...




మహాజన సభలో చైర్మన్ వెల్లడి..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 28 (అక్షరంన్యూస్)**

వైరా. వైరా విశాల సహకార పరపతి సంఘ సభ్యుల కు 6 కోట్ల 19 లక్షల రుణ మాఫీ వచ్చిందని సంఘం చైర్మన్ బొర్రా రాజశేఖర్ వెల్లడించారు. శుక్రవారం జరిగిన సంఘం మహాజన సభ కు అధ్యక్షత వహించిన రాజశేఖర్ మాట్లాడుతూ 137 మంది రైతులకు 90 కోట్ల 73 లక్షల కొత్త రుణాలను ఇచ్చి నట్లు తెలిపారు. సొసైటీ ఆద్వర్యం నిర్వహించిన వరి,మొక్క జొన్న ల కొనుగోలు కేంద్రాల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో కొనుగోలు చేసి సంఘ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలు కొరత లేకుండా అందించినట్లు రాజశేఖర్ తెలిపారు. సంఘం కార్యదర్శి బొల్లం రామకృష్ణ 2024 -25 వార్షిక నివేదికను ప్రవేశ పెట్టి సభ్యుల ఆమోదం పొందారు. ప్రస్తుత సంవత్సరం లో నాన్ క్రెడిట్ బిజినెస్ కింద 80 కోట్ల 74 లక్షల రూపాయల వ్యాపారం చేయుటకు,దాని ద్వారా 45 లక్షల లాభాన్ని సంపాదించినట్లు తెలిపారు. సభలో సహకార అధికారి ఇందు మతి, డైరెక్టర్లు కొప్పుల వెంకటేశ్వరరావు,బొల్లెపోగు శ్రీను,తేజావత్ రామకృష్ణ,తాతా బసవయ్య,పరుచూరి స్వరూపరాణి, తడికమళ్ళ ధన లక్ష్మి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసము పథకము సద్వినియోగం చేసుకోండి

**- ఎంపీడీవో జి తిరుపతి**



**ఓదెల /పెద్దపల్లి మార్చి 28(అక్షరం న్యూస్ )**

ఓదెల మండలలోని 22గ్రామాలలో చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులు రాజీవ్ యువ వికాసము పథకము కొరకు ధరఖాస్తు చేసుకోవాలని వయస్సు 21 నుండి 55 సంవత్సరములు కలిగి ఉండాలని వ్యవసాయ అనుబంధ రంగాల కొరకు దరఖాస్తు చేసుకోను వారి వయస్సు 21 నుండి 60 సంవత్సరములు ఉండాలని స్థానిక ఎంపీడీఓ జి, తిరుపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా ప్రవేశ పెట్టిన "రాజీవ్ యువ వికాసము" పథకములో ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, మైనారిటీ అండ్ ఇబ్స్/రీస్ నుండి ఓబీమ్మ్. సి జి జి, గవర్నమెంట్.ఇన్ వెబ్ సైట్ ద్వార ఆన్లైన్ చేసుకోవచ్చును ఇట్టి ఆన్లైన్ అవకాశము ప్రభుత్వ ప్రవేశ పెట్టిన షెడ్యుల్ ప్రకారముగా ఏప్రిల్ 5. వరకు ఆన్లైన్ ద్వార అప్లికేషన్ చేసుకోవచ్చును అప్లై చేసుకున్న వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు మీ యొక్క ఫారములు ఇవ్వాలని పేర్కొన్నారు.
నిధుల నమూనా 50,000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 100% సబ్సిడీ.
50001 నుండి 100000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 90% సబ్సిడీ, బ్యాంకు లోన్ 10%,
100001 నుండి 200000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 80% సబ్సిడీ, బ్యాంకు లోన్ 20%
200001 నుండి 400000 రూపాయలు లోన్ తీసుకున్న వారికి 70% సబ్సిడీ, బ్యాంకు లోన్ 30%
ధరఖాస్తు చేసుకొనుటకు కావాల్సిన డాక్యుమెంట్ లు ఆదాయం, అధార్ కార్డు, కుల దృవీకరణ పత్రం, జతపరచాలని తెలిపారు.

# ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న సీతారాం దూళిపాళ





**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 28/అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపల్ పరిధిలో ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.
శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణను పుప్పాలగూడ పరిధిలోని రాఘవేంద్ర నగర్ పరిసర ప్రాంతాల్లో చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా బెగొనియా గేటెడ్ కమ్యూనిటీ ప్రక్కన గల టెన్నిస్ కోర్ట్ ని ఆనుకొని ఉన్న 15 అడుగుల సి.సి రోడ్ కొంత దూరం పోయిన తర్వాత 3 అడుగులు అన్యాక్రాంతమైన దృష్ట్యా 12 అడుగులకు కుదించుకుపోయిందని, ఇదే రోడ్డు చివరన బహుళ అంతస్తు సముదాయాలు వెలుస్తున్నాయి. కావున రాబోయే కాలంలో ఐదంతస్తుల సముదాయాలు అందు బాటులోకి వస్తే ప్రజల రాకపోకలకు రోడ్డులో తీవ్ర అంతరాయం కలిగే ఆస్కారం ఎంతైనా ఉన్నదని, ఏవైనా అనుకోని సంఘటనలు జరిగి అత్యవసర వాహనాల రాకపోకలకు కూడా ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందిన్నారు. అయినా అన్ని విషయాలు తెలిసిన మున్సిపాలిటీ అధికారులు అట్టి భవనాలకు అనుమతులివ్వడం ఆశ్చర్యంగా ఉన్నదని కావున తక్షణమే స్పందించి ఈ రోడ్డును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు. "ఈ.ఐ.పీ.ఎల్ కార్నర్ స్టోన్ అపార్ట్మెంట్ వెనుక భాగంలో ఉన్న 15 ఫీట్ల మట్టి రోడ్డు సీ.సీ రోడ్డుగా నిర్మించవలసిన అవసరం ఉన్నదనీ స్థానికులు ఎన్ని మార్లు అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఈ రోడ్డు నిర్మాణం చేపట్టలేదనీ" తెలియచేసారు. అల్కాపూర్ పుప్పాలగూడ రోడ్ నెంబర్ 7 లో డ్రైనేజ్ పైప్ లైన్ వేసిన తర్వాత గత 6 నెలలగా రోడ్డు నిర్మాణం చేపట్టలేదని, సాధారణంగా పైపులైను వేసిన తర్వాత రోడ్డు నిర్మాణం కూడా కాంట్రాక్టు పరిధిలోకి వస్తుందని, కానీ మణికొండ మున్సిపాలిటీలో కేవలం గుంతలు తవ్వి పైప్ లైన్లు వేయడం వరకే కాంట్రాక్టర్ ని బాధ్యుణ్ణి చేసిన కారణంగా ఎక్కడ కూడా రోడ్ల నిర్మాణం జరుగుటలేదనీ స్థానికులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అల్కాపూర్ పుప్పాలగూడ రోడ్ నెంబర్ 7 లోనీ ఎస్.ఎం.ఆర్ అపార్ట్మెంట్ కి 11 కె.వి లైన్ అతి సమీపంగా ఉన్న కారణంగా ప్రమాదం పొంచి ఉందని, కావున ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు ప్రమాదం సంభవించక ముందే అపార్ట్మెంట్ నుంచి ఈ 11 కె.వి లైన్ ని దూరంగా జరపాలి. లేకపోతే బంచ్ కేబుల్ వేయ వలసిన అవసరం ఉన్నదనీ వివరించారు. పుప్పాలగూడ పైప్ లైన్ మెయిన్ రోడ్ నుంచి వచ్చే ట్రాఫిక్ రాఘవేంద్ర కాలనీ మీదిగా విపరీతమైన స్పీడ్గా వెళుతున్న కారణంగా స్థానికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ఈ రోడ్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఇక్కడ చాలా అపార్ట్మెంట్లకు జలమండలి వారు ఒక నిర్ణీత సమయంలో తగినంత నీరు విడుదల చేయకపోవడం వల్ల స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనీ వెల్లడించారు. ఈ మేరకు ప్రతి సమస్యను పరిష్కరించాలని కోరినట్లు వివరించారు అధికారులు చర్యలు తీసుకొని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపేవరకు బీ ఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీద నరేందర్, ఉపేందర్ నాథ్ రెడ్డి, గోరకంటి విఠల్, సంఘం శ్రీకాంత్, కిరణ్ యాలాల, మాల్యాద్రి నాయుడు, భానుచందర్, సుమనలినీ, తిరుపతి, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**సుల్తానాబాద్, (పెద్దపెల్లి జిల్లా) మార్చి-28, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్, గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మృతుని కుటుంబ సభ్యులకు దశ దిన కార్యక్రమానికి తోటి పదవ తరగతి, జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదివిన విద్యార్థులు తమ వంతుగా శుక్రవారం రోజు ఆర్థిక సాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో
వి.మనోజ్ మేస్త్రి , కాట్నపల్లి, పూసాల రాజుకుమార్, అజ్జు, వడ్లూరి శ్రీధర్, శ్రీకర్, హమీద్, మారవేణి శ్రీను, గౌస్, సునీల్, సాగర్ బొమ్మ శ్రీధర్, దేవేందర్ అర్జున్, పరుశరామ్, మధు, బూరుగు రాకేష్ గౌడ్, పవన్ బుర్ర రాజు గౌడ్, బండ శ్రీనివాస్, పదవ తరగతి మిత్రులందరూ పాల్గొన్నారు.

# ముస్లింలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

## ఇఫ్తార్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీహరి







**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 28:**

ముస్లింలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడానికి ప్రభుత్వం అంకిత భావంతో కృ షి చేస్తుందని, మత సామరస్యనికి రంజాన్ ప్రతీకగా నిలుస్తుందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మం డల కేంద్రంలోని కెఎన్ఎన్ గార్డెన్ లో రఘునాథపల్లి మండలంతో పాటు లింగాలఘణపురం మండల ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ ముస్లింలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందని, అందులో భాగంగానే బడ్జెట్లో మైనార్టీ వెల్ఫేర్ కు రూ.4 వేల కోట్లు కేటాయించిందని, ముస్లిం కుటుంబాలలో రంజాన్ పండుగ సుఖ సంతోషాలను తీసుక రావాలని అన్నారు. పక్కా ఇళ్లు లేని నిరుపేద ముస్లిం కుటుంబాలకు స్థలం ఉన్నట్లయితే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసే బాధ్యత నాదని, ఎలాంటి సమస్యలు వచ్చిన అందరికి అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివ, రఘునాథపల్లి, లింగాలఘణపురం తహసీల్దార్లు మోహ్సిన్ ముజ్రబ, రవిందర్, డిటి శంకర్, ఏసీపీ భీంశర్మ, మత గురువు నూరి రిజ్వాన్ ఆహ్మద్, ఎండిబాబామియా. ఎస్ కె.బషీరుద్దీన్, మహ్మద్ రఫీ, ఎండి.దస్తగిరి, అస్లాం, మహమ్మద్ షబ్బీర్ మియా, అబ్బాస్ మియా, యాకుబ్ మియా,షరీఫ్, హజ్మత్, మేకల నరేందర్, నీలం యువరాజ్, కొంరెల్లి, కావటి భాస్కర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జిలతో నిరసన.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 28, అక్షరం న్యూస్.**

కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ చట్టం కు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల మేరకు శుక్రవారం నమాజు తర్వాత సుల్తానాబాద్ జామ మస్జిద్ లో ముస్లిం సామాజిక వర్గం వారందరూ నల్లా బ్యాడ్జీలు ధరించి తమ నిరసనలు వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టం ను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ముస్లీం సమాజ మత పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మార్చి 28: పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కోసం కార్పస్ ఫండ్ను ఏర్పాటు చేయాలని, ఈ మేరకు మండలంలోని ఖిలాషాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి మండల కేంద్రంలోని ఎంఇవో కార్యాలయం వరకు ఉగాది సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 30 (ఆదివారం) పాద యాత్ర నిర్వహించాలని ఖిలాషాపూర్ హైస్కూల్కు చెందిన 1985 పూర్వ విద్యార్థి, సీనియర్ సాఫ్ట్వేర్ ప్రొఫెషనల్ కేశిపెద్ది నరసింహ రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన విద్యార్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం. ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు కూడా తమ వంతు పాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. మన తోటి వారి అవసరం కోసం మనం త్యాగంతో కూడుకొని చేసేది అసలైన సేవ అని, విద్యా వ్యవస్థను మెరుగు పరిచే వినూత్న కార్యక్రమానికి ఉగాది నుండే శ్రీకారం చుట్టాలని అన్నారు. ఎండ కాలం లో హైస్కూల్ విద్యార్థులకు ఒక నెల స్పోకెన్ ఇంగ్లీష్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు 20 రోజుల సమ్మర్ క్యాంపు నిర్వహిస్తామని తెలిపారు

# దేవుళ్ల ముందే హామీలు ఇచ్చి, ఇప్పుడు వెనక్కు తగ్గితే చూస్తూ ఊరుకోం...

**బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హెచ్చరిక.**
**రైతుల సమస్యలను లెక్కచేయని**
**కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉంది...**

**భాజపా నేతలు హెచ్చరిక..**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం నిష్క్రియంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కేంద్రంలో "రైతు సత్యాగ్రహ దీక్ష" నిర్వహించింది. ఖమ్మం ధర్నా చౌక్‌లో వేలాదిగా రైతులు, బీజేపీ కార్యకర్తలు కిక్కిరిసిపోయి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఎన్నికల హామీలు అమలు చేయకపోతే మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ నేతలు హెచ్చరించారు.

ఈ రైతు సత్యాగ్రహ దీక్ష ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభం కాగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

రైతుల సమస్యలను లెక్కచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని భాజపా నేతలు హెచ్చరిస్తున్నారు. రుణమాఫీ, పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల ముందు లక్షల కోట్ల రుణమాఫీ హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదని విమర్శించారు. రైతులు అప్పుల ఊబిలో మునిగిపోతూ, బ్యాంకుల వద్ద తలపట్టుకుంటున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

– "దేవుళ్ల ముందే హామీలు ఇచ్చి, ఇప్పుడు వెనక్కు తగ్గితే చూస్తూ ఊరుకోం!"

తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని భాజపా నేతలు మండిపడ్డారు. ముఖ్యంగా ధరణి పోర్టల్ సమస్యలతో రైతులు భూముల నష్టపోతుండగా, ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభించకపోవడం, మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.

"రైతులను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు. అన్ని దేవాలయాలు సాక్షిగా, ప్రజల ముందు హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు పాలన కొనసాగిస్తే భవిష్యత్తులో రైతులే వారికి తగిన గుణపాఠం చెబుతారు," అని భాజపా నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు.

– "ఇది ఆరంభం మాత్రమే%ొ% రైతుల పోరాటం ఇంకా ముందుంది"

రైతుల హక్కుల కోసం భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని భాజపా నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే, మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌ను 2029 ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని బీజేపీ ప్రకటించింది.




ఈ నిరసనలో భాజపా నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు. ధరణి సమస్యలను పరిష్కరించాలి, రుణమాఫీ వెంటనే అమలు చేయాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి, పంటలకు గిట్టుబాటు ధరను నిర్ధారించాలి, వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30,000 పరిహారం ఇవ్వాలి, పంటల బీమా పథకాన్ని పూర్తిగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే భాజపా మరింత ఉద్ధృతమైన ఉద్యమాన్ని చేపడుతుందని నేతలు హెచ్చరించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న ఈ తరుణంలో, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రైతులను మరింత కష్టాల్లోకి నెడుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

– "రైతుల కోసం తుది పోరాటానికి భాజపా సిద్ధం"

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భాజపా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఖమ్మం ధర్నా చౌక్‌లో జరిగిన "రైతు సత్యాగ్రహం" దీక్షతో ప్రారంభమైన ఈ ఉద్యమం, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం కానున్నట్లు భాజపా నేతలు ప్రకటించారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు భాజపా పూర్తిస్థాయిలో సిద్ధమైందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుల సమస్యలు పరిష్కరించకుంటే భాజపా నేతలు మరింత ఆందోళనలు చేపడతామని, చివరికి మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నున్నా రవికుమార్ , శ్యామ్ రాథోడ్ , చావా కిరణ్, చిలుకూరి రమేష్, ఏనుగుల వెంకటరెడ్డి, సీతారాం నాయక్, చిందల శ్రీనివాసరావు, జంపన్న సీతారామరాజు, ఓలా రాజు, బిక్షపతి, బాలు నాయక్ , శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, భూక్య వెంకన్న, ఎల్లారావు గౌడ్, నరికుల వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, కన్నె టి కోటయ్య, మోటూరి నాగేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందడపు సుబ్బారావు, నల్లగట్ల ప్రవీణ్ కుమార్,వీరెల్లి లక్ష్మయ్య, కూచిపూడి వెంకటేశ్వర్లు, సుదర్శన్ మిశ్రా, పరిగళ మధుసూదన్ రావు, నల్లమోతు నాని , టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నవభారతి మండల సమాఖ్య నూతన కమిటీ ఎన్నిక



**జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్) మార్చి 28:**
నవభారతి మండల సమాఖ్య నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష రాలిగా కటుకూరి వసంత, ప్రధాన కార్యదర్శిగా వాతాల హైమావతి, కోశాధికారిగా బి.శ్యామల ఎన్నికయ్యారు. ఈ మేరకు అధ్యక్షురాలు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ప్రమాణస్వీకారం చేశారు. ఎన్నికల కార్యక్రమానికి డిపిఎం రాజేంద్రప్రసాద్ ప్రత్యేక అధికారిగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఎపిఎం సారయ్య, సీసీలు ఎల్లస్వామి, సంపత్, రీనావతి, ఉమాదేవి. సరోజన, భాగ్యలక్ష్మి, జంపయ్య, ఎంఎస్ఏ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 28 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి పట్టణం నందు శుక్రవారం సాయంత్రం సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్ లో ముఖ్య నాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొనిఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ ఈనెల 30వ తారీఖున వేంసూరు మండలం కల్లూరి గూడెంలో నూతన పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ 30వ తారీకు సాయంత్రం మూడున్నర గంటలకు మేంసూరు మండలం మర్లపాడు గ్రామ సెంటర్ నుంచి కల్లూరుగూడెం నూతన ఫ్యాక్టరీ కి భారీ ర్యాలీతో వెళ్ళటం జరుగుతుందని. కావున తల్లాడ మండల నాయకులందరూ సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటిక కిరణ్ కుమార్, మండల యువజన ఉపాధ్యక్షుడు వారాల అజయ్, ఎస్కే జమాల్, తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎంజీఐటీలో నిర్వాణ-25







**రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /మార్చి 28/అక్షరం న్యూస్ :**

గండిపేట్ మండల పరిధిలోని ఎంజిఐటీ కళాశాలలో కళాశాల వార్షికోత్సవం నిర్వాణ -25 ను ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. సుధాకర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఇందులో భాగంగా మొదటి రోజు నిర్వహించిన 24 గంటల జాతీయస్థాయి హ్యాకతాన్ - హ్యాకసావిస25 ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజం ఎదుర్కొంటున్న వివిధ రకాల సాంకేతిక సమస్యలకు పరిష్కారాలు కనుగొనేలా కృషి చేయాలని సూచించారు. యువత సాంకేతికంగా ఎంతో చురుకుగా ఉంటున్నారని, దాన్ని సమాజ, దేశ శ్రేయస్సు కోసం వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన అంశాలలో పోటీ నిర్వహించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, సైబర్ సెక్యూరిటీ, డ్రోన్ టెక్నాలజీ, రోబోటిక్స్, సస్టైనబుల్ ఇన్ఫ్రా, ఓపెన్ ఇన్నోవేషన్ వంటి అంశాలలో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి సుమారు 1100 కి పైగా ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. ముగింపు కార్యక్రమంలో 13 మంది హ్యాక్సావి 25 విజేతలకు రూ.2.5 లక్షలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాణ-25 వైస్ చైర్మన్ డాక్టర్ వి.వెంకట రామయ్య, హ్యాక్సావి 25 కన్వీనర్ డాక్టర్ సిఆర్ కే రెడ్డి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రమాబాయి, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. క్రీడా దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వి.కామాక్షి ప్రసాదు, ఆర్ అండ్ డి డైరెక్టర్, జేఎన్టీయూహెచ్ మాట్లాడుతూ.. 2047 నాటికి దేశాన్ని స్వావలంబన, సంపన్న ఆర్థిక వ్యవస్థగా మార్చాలంటే యువత ముఖ్యపాత్ర పోషించాలని అన్నారు. పూర్వపు స్థితిలో, భారత దేశము విశ్వగురువుగా వర్ధిల్లిందని, ఆ స్థితికి దేశము మరల చేరుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాలీబాల్ క్రీడాకారిణి డాక్టర్ కె. అరుణాదేవి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆరోగ్య మిషన్ విభాగం పోస్టులకు దరఖాస్తులు ఏప్రిల్ 4 లోగా సమర్పించాలి ....

## జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)**
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, ఖమ్మం జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్ సోర్సింగ్ పద్ధతిలో పోస్టులు భర్తీ చేయుటకు అర్హత గల 18 నుండి 44 సంవత్సరాల లోపు వయస్సు గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
సపోర్ట్ ఇంజనీర్స్ (3) పోస్ట్ ల భర్తీకి జోన్-4 కు చెందిన బీ.టెక్ (సీఎస్సీ, ఐటీ, ఈసీఈ / ఎంసీఏ) పూర్తి చేసి, 4 సంవత్సరాల అనుభవం కలిగిన బీసీ - ఎ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని, అలాగే సైకియాట్రిస్ట్ పోస్ట్ (1) భర్తీ చేయుటకు ఎం.డి. (సైకియాట్రీ) లేదా సమానమైన సైకియాట్రీ డిగ్రీ కలిగి ఉండి, 2 సంవత్సరాల అనుభవం కలిగిన మల్టీ జోన్-1 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.
దరఖాస్తులు ఆన్లైన్ లో సబ్మిట్ చేసి, ఆఫ్ లైన్ దరఖాస్తు పూర్తి వివరాలతో నింపి, అప్లికేషను ఫారంతో పాటుగా జిరాక్స్ సర్టిఫికెట్స్ అన్ని జతపరచి కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఏప్రిల్ 4 లోగా సమర్పించాలని, పూర్తి వివరాలకు %ష్ట్రజూం://నిష్ణుఎమిఖవ్.వశ్రీఖఅస్త్రుఱఖ.స్త్రశీజ.ఱఅ%/ సందర్శించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక...

## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు




ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. హిందువులు సైతం రంజాన్ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు




లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. నూతన షాదీఖానా మత పెద్దల అభీష్టానం మేరకే నిర్మిస్తామని అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖర్జూర పండును స్వయంగా తినిపించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముస్లిం మత పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# ఉద్దీపకంతో ఉజ్వల భవిష్యత్తు

**ఆశ్రమాల్లో సత్ఫలితాలనిస్తున్న పుస్తకాలు**
**ఇంగ్లీష్, గణితంపై పట్టు సాధిస్తున్న గిరిబిడ్డలు**
**ప్రాథమిక విద్యపై ఐటీడీఏ పీవో రాహుల్ మార్క్**



**భద్రాచలం మార్చి 28 (అక్షరం న్యూస్)**
భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ముందు చూపుతో ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ లు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో గిరి బిడ్డలు ఎక్కడ కూడా విద్యాపరంగా ఇబ్బంది పడకుండా పునాది స్థాయిలో బలమైన స్టాండర్డ్స్ ను ఇవ్వాలనే సంకల్పంతో భద్రాచలం ఐటిడిఏ ఈ ఉద్దీపన పుస్తకాలను రూపొందించింది. 3,4,5 తరగతుల వారికి గణితము, ఇంగ్లీష్ వర్క్ బుక్కులను నిష్ణాతులైన టీచర్ల చేత తయారు చేపించారు. బొమ్మలతో కూడిన ఈ పుస్తకాలకు గిరి బిడ్డలు సులభంగా నేర్చుకోవడానికి వీలుగా తయారు చేశారు. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు ఇలా అనేక కృత్యాలను పిల్లలు అవలీలగా నేర్చుకొని చక్కని అభ్యాసనాలను పొందుతున్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపకం పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. తద్వారా ప్రాథమిక పాఠశాలలో కింది తరగతిలో అన్ని సబ్జెక్టుల్లో పిల్లలు రాణించేలా గట్టి ప్రయత్నం జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదివే పిల్లలకు రెండవ తరగతి పాఠ్యాంశాలు చదివే పరిస్థితి లేదని, 2018 నుంచి విద్యా ప్రమాణాలు కుంటుపడుతున్నాయని దీనిపై చక్కని ఆలోచన చేయాలని అసెంబ్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేసిన నేపథ్యంలో...భద్రాచలం ఐటిడిఏ పరిధిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉద్దీపనం అనే నూతన పుస్తకాల ఆవిష్కరణ ద్వారా ప్రాథమిక విద్యలో పటిష్ట పునాది పడుతుండం పట్ల సర్వత్ర హర్షాతిరేకాలు వ్యక్తం అవుతుంది. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్ తీసుకుంటున్న విద్యాపరమైన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తుండటం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## విజయవంతంగా నడుస్తున్న మహిళా టైలర్స్ శిక్షణ కార్యక్రమం



పెద్దపల్లి ప్రతినిధి మార్చ్ 28 అక్షరం న్యూస్
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా మహిళా సంఘాల సభ్యులచే బడి పిల్లల యూనిఫార్మ్స్ కుట్టడం కోసం గౌరవ జిల్లా కలెక్టర్ గారు ప్రత్యేక చొరవ తో అదనపు నిధుల నుండి జిల్లాలో 3 చోట్ల ఏర్పాటు చేయబడిన మహిళా టైలర్స్ శిక్షణ కొరకు 13 మండలాల మరియు అర్బన్ మహిళా సంఘాల సభ్యులకు శనివారం నుండి తేదీ (22/03/2025 -31/03/2025) నుండి నడుస్తున్న సుల్తానాబాద్ మండల సమాఖ్య కార్యాలయం నందు ఓదెల శ్రీరాంపూర్ ఎలిగేడు జూలపల్లి సుల్తానాబాద్ రూరల్ %ు% అర్బన్ , కమాన్పూర్ శ్రీ ఆదివరాహ టైలరింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ నందు పెద్దపల్లి కమాన్పూర్ రామగిరి ముత్తారం మంథని రూరల్ %ు% అర్బన్ , ఎన్టీపీసీ, విక్టరీ ఫ్యాషన్ డిజైనర్ సంస్థ నందు వారి యొక్క శిక్షణ సంస్థ నందు అంతర్గాం పాలకుర్తి ధర్మారం పెద్దపల్లి అర్బన్ రామగుండము అర్బన్ మండలాల వారికి గత 7 రోజుల నుండి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ఈ సెంటర్ల లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమం గౌరవ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మేడం గారు ఈరోజు పరిశీలించారు

## చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవం

### పాత్రధారులకు సన్మానం చేసిన బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్



పెద్దపల్లి రూరల్ మార్చి 28 అక్షరం న్యూస్
పెద్దపల్లి మండలం హన్మంతునిపేట గ్రామంలో చిరుతల రామాయణం పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పాత్రధారులకు సన్మానం చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు, ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఏగోలపు సదయ్య గౌడ్ .పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సీతారాముల ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గురువులు తాళ్ళపల్లి రాజేశం గౌడ్,పూదరి శ్రీనివాస్ గౌడ్, బయ్య కొమురయ్య, కారుపాకల కనకయ్య, కందుల శ్రీనివాస్, కుడిక్యాల రమేష్,మ్యాకల తిరుపతి యాదవ్,పడాలశ్రీనివాస్ గౌడ్ అధిక సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## నగరంలోని పార్కులు , పట్టణ ప్రకృతి వనాలలో పచ్చదనం పునరుద్ధరించడానికి చర్యలు





జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో పార్కులు పట్టణ ప్రకృతి వనాలలో పచ్చదనం అభివృద్ధి చేయాలని ఇందుకోసం కావలసిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం%శ% రామగుండం నగరంలోని ఇందిరమ్మ కాలనీ , దుర్గా నగర్ , గౌతమి నగర్ లలోని పార్కులు , పట్టణ ప్రకృతి వనాలు , మియావాకీ ఉద్యానవనాన్ని పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ గ్రీన్ బడ్జెట్ నిధులను సద్వినియోగం చేసుకొని నగరంలో పచ్చదనం పెంపొందించడానికి , పార్కుల నిర్వహణ పనులు అప్పగించడానికి త్వరితగతిన అంచనాలు రూపొందించి సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే నగరంలో నల్లాల ద్వారా రక్షిత మంచి నీరు ప్రతిరోజూ సరఫరా చేసే ప్రయత్నాల్లో భాగంగా భీముని పట్నం , ఎన్ టి పి సి ప్రాంతంలో జరుగుతున్న ట్రయల్ రన్ పరిశీలించారు. భీముని పట్నం తో పాటు హెలిపాడ్ ట్యాంక్ , న్యూ మారేడుపాక , ఎల్కలపల్లి గేట్ ట్యాంక్ ల పరిధిలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , డి ఇ షాబాజ్ , ఎ ఇ తేజస్విని తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యంలో ఏప్రిల్ 17న ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం..

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని రేకుర్తి కంటి ఆస్పత్రి సౌజన్యంతో ఏప్రిల్ 17న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని కంటి వైద్య శిబిర నిర్వహణ కమిటీ చైర్మన్ సందినేని గోపాల్ రావు, అధ్యక్షుడు నార్ల ప్రసాద్ కార్యదర్శి మామిడిపల్లి శ్రీధర్ కోశాధికారి కోదాటి ప్రవీణ్ తెలిపారు. గోదావరిఖని ఆర్యవైశ్య భవన్ అడ్డగుంటపల్లిలో, గురువారం, ఉదయం 9.00గంటల నుండి మ.12.00గం.ల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం జరుగుతుందని వారు తెలిపారు.మరిన్ని వివరాలకు...లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తిఅధ్యక్షుడు లయన్ నార్ల ప్రసాద్అనూష జువెల్లరీ గోదావరిఖని 9052290999 కార్యదర్శి లయన్ మామిడిపెల్లి శ్రీధర్ సాయికృష్ణ జువెల్లరీ గోదావరిఖని 9849427558 కోశాధికారి లయన్ కోదాటి ప్రవీణ్మాజీ కార్పొరేటర్ - 9701348999 సంప్రదించాలని కోరారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో రోబోటిక్ ఏ వన్ వర్క్‌షాప్

### - విద్యార్థులకు రోబోటిక్స్‌లో ప్రావీణ్యత సాధించే అవకాశాలు



పెద్దపల్లి టౌన్ మార్చి 28 అక్షరం న్యూస్
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం పాఠశాలలో రోబోటిక్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించే మరియు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరిచే ఉద్దేశంతో ప్రత్యేక రోబోటిక్ వర్క్‌షాప్‌ను నిర్వహించినట్లు గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ తెలిపారు ఈకార్యక్రమంలో విద్యార్థులు రోబోటిక్స్ ఫిలాసఫీలు ప్రాథమిక సర్క్యూట్‌ల తయారీ ప్రోగ్రామింగ్ మరియు ఆవిష్కరణల పై సమగ్ర అవగాహన పొందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో విద్యార్థులు రోబోట్లను నిర్మించడం వాటిని ప్రోగ్రామ్ చేయడం మరియు వివిధ పనులను చేయించడం వంటి అంశాలను ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సాంకేతిక ఆసక్తిని ప్రోత్సహించి భవిష్యత్తు సాంకేతిక ప్రపంచానికి సన్నద్ధం చేయడంలో ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలు నేటి యువతకు అత్యంత ముఖ్యమైనవి తెలిపారు ఈ వర్క్‌షాప్ ద్వారా మా విద్యార్థులకు రాబోయే టెక్నాలజీ మార్పులను అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పించడం సంతోషకరం అన్నారు రోబోటిక్స్‌లో ప్రావీణ్యత సాధించడం వల్ల భవిష్యత్తులో పరిశ్రమలలో మంచి అవకాశాలు లభిస్తాయి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు పాఠశాల మరియు టీచర్లు ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి అని ఆయన అన్నారు ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ రజినీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు విస్తృతంగా హాజరయ్యారు

## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి



### ....రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

### లిలా ఎన్ ఫోర్స్ మెంట్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-28 అక్షరం న్యూస్‌టీ
పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు . లిసమీక్షలో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణ శ్రీ లతోలి కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో లిరాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,లి గతంలో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య

### ప్రేమ వ్యవహారమే హత్యకు కారణం - పుట్టినరోజు నాడే చివరి రోజు

### పక్కా ప్లాన్తో తుదముట్టించిన యువతి తండ్రి - కన్నీరుమున్నీరవుతున్న బాధిత కుటుంబం

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

పెద్దపల్లి, ప్రతినిధి మార్చి-28 అక్షరం న్యూస్
ప్రేమ వ్యవహారం దారుణ హత్యకు కారణమైంది. పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య చోటుచేసుకుంది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో 17 ఏళ్ల సాయికుమార్ గౌడ్ దారుణ హత్యకు గురయ్యాడు. తన కూతురిని ప్రేమిస్తున్నాడనే నేపంతో సాయి కుమార్ ను యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దారుణంగా హతమార్చాడు. ముప్పిరితోటకు చెందిన పూరెల్ల పరశు రాములు జ్యోత్స్న దంపతుల కుమారుడు సాయికుమార్ చదువు మానేసి గ్రామంలో ఖాళీగా ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ యువతితో ప్రేమలో పడ్డాడు. ఈ విషయం తెలిసిన యువతి తండ్రి సాయి కుమార్ ను హతమార్చేందుకు పన్నాగం కొన్నారు.పక్కా ప్లాన్తో..ఈ క్రమంలో గురువారం రాత్రి సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా గ్రామ శివారులో మిత్రులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటుండగా అక్కడికి చేరుకున్న యువతి తండ్రి సదయ్య గొడ్డలితో యువకుడిపై దాడి చేశాడు. దీంతో యువకుడు సాయికుమార్ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఆస్పత్రికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకుంటామని తెలిపారు. మృతుడు సాయికుమార్ పుట్టినరోజే హత్యకు గురి కావడం గ్రామంలో కలకలం రేపింది.



## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో ఉగాది కవి సమ్మేళనము

### కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్




శేరిలింగంపల్లి మార్చి 28 అక్షరం ప్రతినిధి
ఉగాది కవి సమ్మేళనము శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని చందానగర్ లో గల శ్రీ విశాఖ శారదా పీఠ పాలిత వేంకటేశ్వర స్వామివారి దేవాలయము ప్రాంగణంలో పాలకమండలి వారి సహకారముతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కవి సమ్మేళనాన్ని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సుదర్శన సత్యసాయి జ్యోతి ప్రదీపనము చేసి ప్రారంభించారు. ఈ కవి సమ్మేళనానికి కళాసింధు డాక్టర్ ఆలపాటి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాస్య బ్రహ్మ మరియు పాత్రికేయుడు డాక్టర్ శంకరనారాయణ అలాగే అతిథులుగా ఆచార్య బాశెట్టి లతగారు తెలుగుశాఖ, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ, డాక్టర్ ములుగు అంజయ్య శతావధాని, చిత్రకవితా సామ్రాట్ చింతా రామకృష్ణారావు, సంచాలక చక్రవర్తి కటకం వెంకటరామశర్మ, ఆర్టిస్ట్ యెండూరి సురేష్ బాబుగారలు పాల్గొన్నారు. ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం, కవి సమ్మేళనాలను నిర్వహించడం అనాదిగా వస్తున్న సనాతన సాంప్రదాయం. ఉగాది నక్షత్ర గమనానికి ప్రతీక. తన ఊహాశక్తి, కల్పనాశక్తులనే మనో నేత్రాలతో దేనినైన దర్శించి ముగ్ధ మనోహరముగా, సరళంగా, భావయుక్తంగా, వచన, పద్యరూపాలలో వెల్లడించే వాడే కవి. కవి నిత్య నూతన సృష్టి చేస్తూ ఉంటాడు. ఈ వసంతఋతువు నిత్య నూతనానికి ప్రతీక. వసంతకాలమున కలిగేటటువంటి సహజసిద్ధమైన, ప్రకృతి పరమైన మార్పులకు అనుగుణంగా నూతన ఉత్తేజంతో ప్రతిక్షణం కవిత్వాన్ని పండిస్తాడు. ఈ వసంతంలో మావిచిగురు తినిన కోయిల ఎలా హృద్యంగా కూస్తూ ఉంటుందో, కవి కూడా నిరంతరము తన రసాత్మకమైన కవితాగానం చేస్తూ అందరినీ ఆనందడోలికలలో ముంచెత్తుతూ హృదయాలను పరవశింప జేస్తుంటాడు అని అన్నారు. ఈ సందర్భంగా సుప్రసిద్ధులైన కవికోకిలలు 63 మంది తమ కవితా మాధుర్యాన్ని వినిపించి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు. తదనంతరం అతిథులను, కవులను సాంప్రదాయ బద్ధంగా వేదమంత్రాలతో శాలువా, పగిడి, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమం ఆర్టిస్ట్ యెండూరి సురేష్ బాబు సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విజయలక్ష్మి, వాణి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, పాలం శ్రీను, జనార్దన్, జిల్ మల్లేష్, సందూరి వెంకటేశ్వర రాజు, శివరామకృష్ణ, రావు, సత్యనారాయణ, భమిడిపాటి అలాగే దేవాలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# 2010 బ్యాచ్ విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ల ఆత్మీయ సమ్మేళనం..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం సిటీ లోని ఓ ప్రముఖ హోటల్లో 2010 బ్యాచ్ విశ్రాంత సబ్ ఇన్స్పెక్టర్ల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగినది. ఈ సమావేశంలో 2010 బ్యాచ్కు చెందిన 8 మంది విశ్రాంత ఎస్సైలు జె నాగేశ్వరరావు, రాజ నరసయ్య, వెంకటరత్నం, ఎం నాగేశ్వరావు, ఎండి సర్వర్, రాంబాబు, ఎం నాగేశ్వరరావు మరియు సోమేశ్వరరావు లు ఇటీవల అకాల మరణం చెందినందున వారికి రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం పోలీసు శాఖలో, సుదీర్ఘ సర్వీస్ లో జరిగిన కేసుల మరియు పోస్టింగుల విషయమై ఎంతో పేరుగాంచిన అప్పటి పోలీసు అధికారుల గురించి చర్చించుకుని భావోద్వేగానికి గురై ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఆనందంతో మురిసిపోయినారు. పిల్లల చదువులు మరియు ఉద్యోగాల విషయం చర్చించుకుని ఈ సమ్మేళనం ఇంకా కొన్ని సంవత్సరాలు ఆయుష్షును పెంచిందని సంబరపడిపోయినారు. ఆరోగ్య విషయంలో అందరూ చాలా జాగ్రత్తలు తీసుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలలో పాల్గొని ఆరోగ్యపరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని, పెన్షనర్స్ సమస్యలపై ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు చర్చించి ఒత్తిడి తీసుకురావాలని, ఇప్పటికీ వారికి, వారి కుటుంబాలకు అన్నం పెడుతున్న పోలీస్ శాఖను ఎప్పటికీ మరువలేమని అందులో పని చేయడం భగవంతుడు తమకు ఇచ్చిన సువర్ణావకాశమని కొనియాడినారు. చివరగా భారమైన హృదయాలతో ఒకరికొకరు వీడ్కోలు చెప్పుకొని మళ్లీ ఇదేవిధంగా కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమంలో కె వెంకటేశ్వర్లు, రుద్ర వెంకటనారాయణ, జైకర్ బాబు, తోట వెంకటేశ్వర్లు. వి కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు కుటుంబరావు, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, లాల్ బహుదూర్ రామచంద్రరాజు, ఏ కోటేశ్వరరావు, కృష్ణ, వి. దేవ సహాయం, హెచ్ ప్రభాకర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి సిఫారసుతో రూ.3లక్షల పీఎంఎన్ఆర్ఎఫ్ ఆర్థిక సాయం మంజూరు..

### క్యాంపు కార్యాలయంలో పత్రం అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)



ఖమ్మం: తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన రామిశెట్టి పూజిత బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి(పీఎం ఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 3 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ మంజూరు పత్రాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం..పూజిత తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ నేత డాక్టర్ కోటా రాంబాబు విజ్ఞప్తి మేరకు ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకొని.. తమిళనాడు రాష్ట్రంలోని సీఎంసీ హాస్పిటల్ లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్స నిర్వహించే%శ%దుకు ఈ మేరకు ఆర్థిక సాయం మంజూరు చేయించారని తెలిపారు. ఆమె శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. అత్యవసర వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం మంజూరు చేయించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీలో..రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### – డోర్నకల్– మిర్యాలగూడ,గద్వాల అలైన్మెంట్ పై చర్చ..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)



ఖమ్మం:పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా..డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ గురించి చర్చించారు. ఖమ్మం ఎంపీ .. వివరించిన తీరును బట్టి.. రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించిన అంశాలను కచ్చితంగా పరిశీలనలో ఉంచుకుంటామని ఈ సందర్భంగా అభయమిచ్చారు.

# ఎల్ ఆర్ ఎస్ రాయితీ గడువు పెంచండి..

## శ్రీకాంత్, వై విక్రమ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్ ఆర్ ఎస్ ( లే అవుట్ రెగ్యులరైజేషన్ ) స్కీమ్ 25/ రాయితీ గడువు పెంచాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ ఈఈ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఆన్ లైన్ లో వివిధ కారణాలతో కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిపై ప్రతీ దరఖాస్తుదారుడిని అధికారులు పిలిచి వివరించగా అర్థం అయిరీతిలో తెలియజేయాలని డిమాండ్ చేశారు. వేల మంది దరఖాస్తుదారలకు పెండింగ్ లో వుండటానికి గల కారణాలను వివరించాలని కోరారు. ఫోన్ ల ద్వారా సమాచారం చెప్పడం, లేదా స్వయంగా సమస్య ఎక్కడ ఆగిందో వారికి వివరణలు ఇవ్వాలని కోరారు. చెరువు శిఖం భూములు, మున్నీరు బఫర్ జోన్ల భూములు, వాగులు, మరియు ప్రభుత్వ భూముల్లో కూడా వేసిన వెంచర్స్ లాంటి వాటిలో దరఖాస్తులు పరిస్థితి ఏమిటి అనేది కమిషనర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైట్ రేషన్ కార్డు వున్నవారికి 25/ రాయితీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భుక్యా శ్రీనివాసురావు, బోడపట్ల సుదర్శన్ వజేనేపల్లి శ్రీనువాసురావు, ఎల్లంపల్లి వెంకట్రావు, ఎస్ కె నాగులు మీరా, ఇమామ్, నర్రా రమేష్, మెహరిన్నిసా బేగం, కె శ్రీనువాసురావు , వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## అగ్నిపథ్ ఆర్మీకి ఎంపికైన యువకులకు ఘన సన్మానం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 28, అక్షరం న్యూస్.

అగ్నిపథ్ ఆర్మీ లో రిక్రూట్మెంట్ అయిన సుల్తానాబాద్ గట్టేపల్లి గ్రామాలకు చెందిన ఎలవేని గణేష్, కౌడగని రాజేశ్,శీలం అభినయ్ వర్మ,లను సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ మాట్లాడుతూ గత డిసెంబరు నెలలో హైదరాబాద్ లో జరిగిన అగ్నిపథ్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో విశేష ప్రతిభ కనబర్చి అగ్నిపథ్ ఆర్మీ కి ఎంపిక పట్ల అభినందించారు.మన ప్రాంతానికి చెందినవారు దేశా సైనిక రక్షణ ఉద్యోగనికి ఎంపికావడం గర్వ కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి ఆమిరిశెట్టి తిరుపతి వ్యాయామ ఉపాధ్యాయులు కల్వల వెంకటేష్ ఆర్. రాకేష్ సీనియర్ క్రీడాకారులు గెల్లు మధుకర్ ఆమిరిశెట్టి రాకేష్ ఆకుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఏఎస్ఐకి సన్మానం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

గోదావరిఖని పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ ఏ ఎస్ ఐ గా కొనసాగిన గండి రవికుమార్ పదవి విరమణ సందర్భంగా శుక్రవారం ఆయనకు పోలీస్ అధికారులు ఘనంగా సన్మానించారు. సుమారు 36 సంవత్సరాలుగా అంకితభావంతో పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ గోదావరిఖని రామగుండం తోపాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో అనేక పోలీస్ స్టేషన్లో సేవలందించారని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జ కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్ర టిసిపి రాజు తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు





# పంజాబ్ రైతులపై నిర్బంధం ఎత్తివేయాలి..

### కనీస మద్దతు ధరల కు చట్టబద్ధత కల్పించాలి . సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతులు నిరసన .. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి.. రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలి.. ఎస్ ఎస్ కె ఎం నాయకులు బొంతు రాంబాబు, గుర్రం అచ్చయ్య

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం:– కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా పంజాబ్ లో జరుగుతున్న రైతు ఉద్యమం పై జరుగుతున్న నిర్బంధం ఆపాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని, వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలు వద్ద నిరసన లో భాగంగా ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు మలీదు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతుల ఉద్యమం జరిగినప్పుడు హామీ ఇవ్వడం , హామీ అమలు చేయకపోవడం అనావయతీ అయింది అన్నారు, 2020 నవంబర్ 26 నుంచి 13 నెలల పాటు దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన రైతు ఉద్యమం సందర్భంగా వ్రాతపూర్వకంగా కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయలేదని అన్నారు. కనీస మద్దతు ధర చట్టబద్ధత కోరుతూ, వ్రాతపూర్వకంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత నవంబర్ 26 నుంచి రైతు నేత జగ్జత్ సింగ్ దల్లేవాల్ చెప్పటిన నిరాహారదీక్ష సందర్భంగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వం లో రైతు ఉద్యమ నేతలతో చర్చలు జరిపి హామీ అమలు చేస్తామని మరో హామీ ఇచ్చారు అని అన్నారు, పంజాబ్ లో జరుగుతున్న రైతు ఉద్యమం అణిచివేత లో భాగంగా తీవ్ర నిర్బంధం కు అక్కడ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పాల్పడడం సరికాదని అన్నారు, నిర్బంధం ఎత్తివేయాలి అని డిమాండ్ చేశారు, నూతన వ్యవసాయ మార్కెట్ విధాన పత్రం ఉపసంహరించుకోవాలని వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని



డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి అని ఇప్పటికీ జిల్లా లో గత పది రోజులుగా మొక్కలు కొనుగోలు ప్రారంభం అయింది అని వారం రోజులు క్రితం క్వింటాళ్ల కు రూ 2600 ధర ఉంటే నేడు 2000 కు పడి పోయింది అని అన్నారు ఖమ్మం జిల్లాలో లక్ష లోపు బ్యాంకు రుణం ఉన్న లక్ష మంది రైతులకు రుణమాఫీ కాలేదు అని రాష్ట్ర మంత్రి వర్గంలో కీలక పోర్ట్ఫోలియో ఉన్న ముగ్గురు జిల్లా మంత్రులు భాధ్యత తీసుకుని జిల్లా రైతులకు అన్యాయం జరుగకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం జిల్లా కార్యదర్శి అవుల వెంకటేశ్వర్లు,తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ కె మీరా, దుగ్గి కృష్ణ, తోట వెంకటరెడ్డి,కుసుపూడి మధు, బాణాల శ్రీనివాసరావు,బోడేపూడి వీరభద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఎర్రా శ్రీనివాసరావు, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బద్దెల వెంకయ్య, కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి రైతు సమస్యలు పై సంయుక్త కిసాన్ మోర్చ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెంటనే ఖమ్మం జిల్లా లో మొక్క జొన్న కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట..

## ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో వక్తలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఖమ్మం రూరల్ మండలంలో 31మంది లబ్ధిదారులకు రూ. 9,33,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 24మంది లబ్ధిదారులకు రూ. 5,91,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం వక్తలు మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ , మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు జడల నగేష్ గౌడ్, కర్లపూడి భద్రకాళి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, సుధాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తాటికొండ కిరణ్, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు యాదగిరి, రానేరు మురళి తదితరులు పాల్గొన్నారు.

## స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ టీమ్



**పెద్దపల్లి టౌన్ మార్చి 28 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పిసిపియన్ డిటి. అడ్వైజరి కమిటి సమావేశంను డా.జి అన్నా ప్రసన్నకుమారి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్బంగా మాట్లాడుతూ కమీషనర్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు అని అన్నారు జిల్లాలో 31 స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారున్నారు ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని తెలిపారు 15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశామని అన్నారు.జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు మరియు సహకారాన్ని అందిస్తాము అని అన్నారు ఈ సమావేశంలో డా.శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్., డా. వి. వాణిశ్రీ ప్రోగ్రామ్ ఆఫీసర్ యంహెచ్ఎన్ డా. శ్రీదేవి , గైనకాలజిస్ట్ డా. రవీందర్ పిడియాట్రిషియన్, శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అధ్యక్షులు, శ్రీమతి సరస్వతి, జిల్లా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు

# ఎన్టీపీసీ రామగుండంలో ముగిసిన హిందీ రాజభాష త్రైమాసిక సమావేశం




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాజభాష అమలు కమిటీ త్రైమాసిక సమావేశం ఎన్ టి పి సి రామగుండంలో శుక్రవారం జరిగింది. దీనికి సీనియర్ అధికారులందరూ హాజరయ్యారు హిందీ భాష వాడకం మరియు ప్రచారం, అలాగే భారత ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల సాధనను సమీక్షించారు.ఈ సందర్భంగా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత మాట్లాడుతూ రాజ్‌భాష శాఖ చేసిన నిరంతర ప్రయత్నాలను ప్రశంసించారు. హిందీని ప్రోత్సహించడంలో రాజ్‌భాష శాఖ చేసిన కృషి ప్రశంసనీయమని మరియు కంపెనీ పని సంస్కృతిని సానుకూలంగా ప్రభావితం చేసిందని ఆయన పేర్కొన్నారు.' జి ప్రాంతంలో ఉన్నప్పటికీ, ఎన్టీపీసీ రామగుండం "స్వర్ణశక్తి" అవార్డును అందుకున్నట్లు సమంత ప్రత్యేకంగా అన్నారు. ఇది శాఖ యొక్క శ్రేష్ఠత మరియు అంకితభావానికి ప్రతీక. సమిష్టి కృషి ఫలితంగా ఈ విజయం సాధించినందుకు ఆయన అన్ని ఉద్యోగులను అభినందించారు.



సమావేశంలో, దక్షిణ ప్రాంత మానవ వనరుల ప్రాంతీయ అధిపతి ఎస్ ఎన్. పాణిగ్రాహి కూడా తన ఆలోచనలను పంచుకున్నారు. ఉద్యోగులలో భాష పట్ల ఆసక్తి మరియు అవగాహన పెంచడానికి హిందీలో ఒక నాటకాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. అదనంగా, ఉద్యోగుల సృజనాత్మకతను ప్రోత్సహించడానికి "వాల్ మ్యాగజైన్" చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.న్యూఢిల్లీలోని రాజ్‌భాషా విభాగం అధిపతి అతర్ సింగ్ గౌతమ్, కమిటీ సభ్యులకు మార్గనిర్దేశం చేయడానికి ఆన్‌లైన్‌లో చేరారు మరియు హిందీ వినియోగం మరియు ప్రచారం పెంచడానికి గణనీయమైన సూచనలను అందించారు.ఈ సందర్భంగా, 2024-25 సంవత్సరానికి హిందీ రాజ్‌భాషా వార్షిక పత్రికను కూడా ప్రారంభించారు. ఈ పత్రికకు సహకరించిన రచయితలందరినీ వారి సహకారాలకు ప్రశంసగా ప్రత్యేక జ్ఞాపికలతో సత్కరించారు. ఈ పత్రిక హిందీ భాష పట్ల మన అంకితభావం మరియు ప్రయత్నాలకు నిదర్శనంగా పనిచేస్తుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జనరల్ మేనేజర్ (ఓ అండ్ ఎం) శ్రీ ఎ.ఆర్. దాస్, జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీ కె.సి. సింఘా రాయ్, న్యూఢిల్లీలోని ఎన్‌టిపిసి సెంట్రల్ ఆఫీస్, రాజ్‌భాషా విభాగం అధిపతి అతర్ సింగ్ గౌతమ్, అలాగే మానవ వనరుల అధిపతి, ఎజిఎం (టిఎస్), ఎజిఎం (ఐటి) మరియు ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ ముఖ్యమైన సమావేశంలో హాజరైన వారందరూ చురుకుగా పాల్గొని హిందీ భాష యొక్క ప్రాముఖ్యతను చర్చించారు.



## ఎంబీఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ పట్టా అందుకున్న లయన్ ఏపూరి సాయి సుస్మిత..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 28 (అక్షరంన్యూస్)**





దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ అనుబంధ సంస్థ ముంబై జియో యూనివర్సిటీలో ఎం బిఏ డిజిటల్ మార్కెటింగ్ %డ% మీడియా కమ్యూనికేషన్స్ లో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను పూర్తిచేసిన ఏపూరి సాయి సుస్మిత కు ముంబై జియో ఇన్స్టిట్యూట్లో ఎంబీఏ పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ పట్టాను అందుకున్నారు . ముంబై జియో ఇన్స్టిట్యూట్లో జరిగిన కాన్వికేషన్ లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్-సేల్స్ ఫోర్స్ సీఈవో అరుంధతి భట్టాచార్య జియో యూనివర్సిటీ ఛాన్స్ లర్ పద్మ విభూషణ్ ఆర్ ఏ మసీల్ కర్ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ దీపక్ శైలేష్ కుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పాలక్ క్షిత్ చేతుల మీదుగా సాయి సుస్మితకు పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ను అందించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన రిలయన్స్ కంపెనీ అధినేత ముఖేష్ అంబానీ జియో యూనివర్సిటీలో ఎంబీఏ సర్టిఫికెట్ అందుకున్న సాయి సుస్మితను పలువురు లయన్స్ సభ్యులు అభినందించారు అభినందించిన వారిలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ జీఎస్టీ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు వెంకటేశ్వరరావు సెక్రటరీ అబ్బూరి రమేష్ ట్రెజరర్ గోపాల్ లగడపాటి ప్రభాకర్ రావు చింతోజు నాగేశ్వరరావు వనమా విశ్వేశ్వరరావు గజ్జల కృష్ణమూర్తి మాదినేని సునీత డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు వీరారెడ్డి కట్ల సురేష్ రంగా సత్యనారాయణ చెరుకూరి శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు నూకల ప్రసాదరావు పి ఆర్ ఓ ఏపూరి రాజారావు కొమిరిశెట్టి శ్రీధర్ మిట్టపల్లి రమణ ఏడు నూతల బుచ్చి రామారావు పులి కృష్ణార్జునరావ్ పలువురు ప్రముఖులు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు అభినందించారు.

## వారసంత అంగడి వేలం పాటను దక్కించుకున్న ఐలేని కిషన్ రెడ్డి



**హుస్నాబాద్ /సిద్దిపేట మార్చి 28(అక్షరం న్యూస్ )**

హుస్నాబాద్ వారసంత అంగడి ఫీజులు వసూలు చేయడం కొరకు నిర్వహించిన వేలం పాట మూడుసార్లు వాయిదా పడి మళ్లీ తిరిగి నాల్గోసారి శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.వారసంత అంగడి వేలం పాటలో 11 మంది టెండర్దారులు పాల్గొన్నారు. గత కొద్ది రోజుల ముందు టెండర్స్ దారులు టెండర్ ధరను తగ్గించాలని మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కమిషనర్ పై అధికారులు దృష్టికి తీసుకెళ్లగా గడిచిన టెండర్ల ధరఆధారంగా 2022-23 సంవత్సరంలో76 లక్షల 6 వేల రూపాయలకు గాను, 2023-24 సంవత్సరంలో టెండర్ 80 లక్షలకు గాను,2024-25 సంవత్సరంలో టెండర్ కోటి 26 లక్షల 27 వేల 300 రూపాయలకు పోగా 1965 చట్టం ప్రకారం సరాసరి మూడు సంవత్సరాల టెండర్ ధరలను విభజించగా సర్కారు వారి పాటగా 92 లక్షల పదివేల 600 రూపాయలు గాను మున్సిపల్ సిబ్బంది వేలం పాటను ప్రారంభించారు. చివరగా వేలంపాట ముగిసే సరికి 92 లక్షల 20వేల 667 రూపాయలకు ఐలేని కిషన్ రెడ్డిగెలుచుకున్నారని మున్సిపల్ కమిషనర్ టీ.మల్లికార్జున్ తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు కేంద్ర మంత్రి కుమారస్వామితో భేటీ..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)**



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి. కుమారస్వామితో శుక్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. ఎంపీ రవిచంద్ర పార్లమెంటు లోని మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి ఆదిలాబాద్ వద్ద ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు.వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా నెలకొల్పిన ఈ పరిశ్రమ కొన్నేళ్లుగా మూతపడడంతో కార్మికులు,వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు.ఈ విషయమై మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన కార్మిక నాయకులతో కూడిన ఒక ప్రతినిధి బృందం వచ్చే నెల 2వతేదీన ఢిల్లీ వస్తున్నదని,వారు కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా, మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు.

## మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి ..

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 28 (అక్షరంన్యూస్)**

వైరా:-ఖమ్మం జిల్లాలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలు వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మండలంలో విప్పలమడక, లింగన్న పాలెం గ్రామాల్లో మొక్క జొన్న కలాలు పరిశీలించారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా లో గత పది రోజులుగా ప్రైవేటు వ్యాపారులు మొక్కలు కొనుగోలు ప్రారంభం చేశారు అని క్వింటాళ్ల కు రూ 2600 ధర నేడు 2000 కు పడిపోయి రైతులు నష్టపోతున్నారు అని అన్నారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అలస్యం కావడం వల్ల రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించడం లేదని అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మొక్క జొన్న కోనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని లేనిపక్షంలో రైతులను కదిలించి ఉద్యమం చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య,గరికపాడు సోసైటి డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి,గరిడేపల్లి పుల్లారావు, కృష్ణ, సత్యం, రైతులు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్ కి వినతి .. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేయాలని తెలంగాణ రైతు సంఘం, అఖిల భారత ఐక్య కిసాన్ సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి కి శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు, వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ నాయకులు కాపా కృష్ణమూర్తి కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నేతలు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/వైరా 28 (అక్షరంన్యూస్**

వైరా మండల పరిధిలోని అష్టగుర్తి గ్రామం చెందిన కాంగ్రెస్ నాయకులు కాపా కృష్ణమూర్తి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు అష్టగుర్తి గ్రామానికి వెళ్లి కాపా కృష్ణమూర్తి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వారిలో వైరా మండల కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ మాజీ సర్పంచ్ ఇటుకల మురళి తదితరులు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అధికారులారా ప్రమాదాలు జరిగితే తప్ప మీరు స్పందించరా...


### ప్రమాదాల నుండి కాపాడాలని వేడుకుంటున వాహనదారులు.. జాతీయ రహదారి పక్కన కంప చెట్లను తొలగించరా.. వాహనదారుల ఇక్కట్లు...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ తల్లాడ 28 (అక్షరంన్యూస్)**



రాజమండ్రి జాతీయ రహదారిపై తల్లాడ మిట్టపల్లి మార్గంలో ఇరువైపులా కంప చెట్లు చెత్తాచెదారం పెరిగి వాహనచోదకులకు ఇబ్బందికరంగా మారిందని వాహన చోదకులు వాపోతున్నారు, ద్విచక్ర వాహనదారులకు కళ్ళల్లో కంప చెట్లు గుచ్చుకునేలా ప్రమాదకరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, రహదారిపై ప్రయాణం అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుందని, ఎదురుగా వాహనాలు వస్తే పక్కకు జరిగితే ముళ్ళు గుచ్చుకుంటున్నాయని, కళ్ళు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు, భారీ వాహనాలు వచ్చినప్పుడు పక్కకు తప్పుకోవాలంటే ముళ్ళకంచెలు పెరిగి రహదారి కమ్మేయడంతో ఎటు పోవాలో అర్థం కానీ పరిస్థితి ప్రమాదాలు జరిగే అవకాశం పొంచి ఉంది, ఆర్ అండ్ బి అధికారులు ఇకనైనా స్పందించి రహదారి వెంట ఉన్న ముళ్లపదలను చెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హైడ్రా కమిషనర్ ను కలిసిన దూబే కాలనీవాసులు




**శేరిలింగంపల్లి మార్చి 28 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి పరిధి దూబే కాలనీలోని 10 మీటర్ల రోడ్డును లింగంపల్లి రైల్వే స్టేషన్ రోడ్డుకు అనుసంధానం చేయాలని దూబే కాలనీవాసులు హైడ్రా కమిషనర్‌ను కోరారు. శుక్రవారం దూబే కాలనీ వాసులు హైడ్రా కమిషనర్ ఏవీ రంగ నాథ్‌ను సికింద్రాబాద్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. దూబే కాలనీ 111 సర్వే నెంబర్ లోని 10 మీటర్ల దూరంలో ఉన్న రోడ్డుతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, కొన్ని సార్లు రోడ్డు రద్దీగా ఉండడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డుకు మా కాలనీ రోడ్డుకు అనుసంధానం చేస్తే ప్రయాణం సాఫీగా సాగేందుకు వీలుంటుందని కోరారు. దీనికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్డును పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కాలనీవాసులు తెలిపారు. కమిషనర్ ను కలిసిన వారిలో కాలనీ గౌరవ అధ్యక్షుడు, అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కాలనీ వాసులు ఉన్నారు.

# పంజాబ్‌లో రైతులపై అణిచివేత,అక్రమకేసులపై నిరసన

## కలెక్టర్ ఆఫీసు ముందు రైతు సంఘాల ధర్నా




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం** సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈరోజు పెద్దపల్లి జిల్లా కమిటీల రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా చేసి నిరసన తెలపడం జరిగింది, అనంతరం కలెక్టర్ గారికి మెమోరె%శీ%డం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ... పంజాబ్ రాష్ట్రంలో అక్రమంగా నిర్బంధించిన రైతులపై, రైతు నాయకులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కల్పించి, సమగ్ర చట్టం తీసుకురావాలని, కేంద్రంలోని మోడీ సర్కార్ ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రద్దయిన మూడు నల్ల చట్టాలను మరో రూపంలో కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా కొత్త చట్టాలను తీసుకొస్తున్నాడని వీటిని తక్షణమే రద్దు చేయాలని దుయ్యబట్టారు, లేనిచో ఎస్కేయం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘాలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, అఖిల భారత రైతుకుల సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, ఎల్ భీమయ్య, జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, రైతు సామస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, రైతు సంఘం జిల్లా కన్వీనర్ తాండ్ర సదానందం, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరు మల్లేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, మాస్ లైన్ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, టి. రాములు, బరపాటి మల్లయ్య, కె. రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా కోర్టులో జిల్లా బార్ అసోసియేషన్ ఎన్ని కలలో విజయం సాధించిన..

### తొండపు వెంకటేశ్వరరావు అభినందించిన బిజెపి పార్టీ మండల సీనియర్ నాయకులు ఆపతి వెంకట్రామారావు



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 28 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం వెంగన్నపేట (గూడూరు) గ్రామ వాస్తవ్యులైన తొండపు వెంకటేశ్వరరావు గత 35 సంవత్సరాల కాలం నుండి ఖమ్మం జిల్లా కోర్టు నందు అడ్వకేటుగా, సామాజిక కార్యకర్తగా పేద ప్రజలకు నిస్వార్ధంగా న్యాయ సహాయాన్ని అందిస్తూ మూడున్నర దశాబ్దాల కాలం నుంచి జిల్లా కోర్టులో తమ సేవలను అందిస్తున్నారు. గురువారం ఖమ్మం జిల్లా కోర్టులో ఉత్కంఠ భరితంగా జరిగిన అధ్యక్ష పోటీలో తమ ప్రత్యర్థి పై168 ఓట్ల మెజారిటీతో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గెలుపొందడం జరిగినది గెలుపొందిన తొండపు వెంకటేశ్వరరావు మన తల్లాడ మండల ప్రజలకు సుపరిచితుడు కావడం మన మండలం ప్రజల సౌభాగ్యమని పేదలకు మన మండల ప్రజలకు ఇతోదికంగా న్యాయ సహాయం అందించాలని, ఈ విజయం తల్లాడ మండలానికి గూడూరు గ్రామానికి గర్వకారణమని వారిని కన్న తల్లిదండ్రులు అభినందనీయులని, భాజపా నాయకులు ఆ పతి వెంకట రామారావు వారిని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిఆర్ఎస్ నేతలు ట్రాన్స్ జెండర్‌లకు క్షమాపణ చెప్పాలి



**జ్యోతి నగర్ ఎన్ టి పి సి మార్చ్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ట్రాన్స్ జెండర్ లకు కల్పిస్తున్న వసతుల గురించి చర్చిస్తుండగా బి ఆర్ ఎస్ నేతలు మాజీ మంత్రి హరీష్ రావు ,ప్రశాంత్ రెడి ట్రాన్స్ జెండాలను అవహేళన చేస్తూ వ్యవహరించిన తీరును రామగుండం నియోజకవర్గం ట్రాన్స్ జెండర్ ల కమ్యూనిటీ తీవ్రంగా ఖండించింది. శుక్రవారం రాత్రి ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ రాజీవ్ రహదారి వద్ద ట్రాన్స్ జెండర్స్ కమ్యూనిటీ, పెద్దపెల్లి జిల్లా మోడ్రన్ అవేర్నెస్ సొసైటీ కి చెందిన లాస్య శివాని భవాని లతోపాటు పలువురు పాల్గొని టిఆర్ఎస్ నేతల తీరును తీవ్రంగా ఖండించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ట్రాన్స్ జెండాలను గుర్తించి ట్రాఫిక్ వాలంటీర్లుగా నియమించారని అన్నారు, ఇదే విషయాన్ని మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతుంటే ట్రాన్స్ జెండాలను అవహేళన చేసే విధంగా మాజీ మంత్రి శ్రీధర్ బాబు ప్రశాంత్ రెడ్డిలు వ్యవహరించారని అన్నారు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ట్రాంజెండర్లు ఉద్యమ నేత కేసీఆర్ తో కలిసి పోరాటాలు చేశామని అన్నారు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్ గురించి ఏమాత్రం పట్టించుకోలేదని అన్నారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ట్రాన్ జెండర్ లకు గుర్తింపు ఇస్తున్నారని అన్నారు, ఏనాడు కూడా తమను పట్టించుకోని బి ఆర్ ఎస్ నేతలు అవహేళన చేసే విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు, ట్రాన్ జెండర్ ల పట్ల అవహేళనతో వ్యవహరించిన మాజీ మంత్రి హరీష్ రావు ప్రశాంత్ రెడ్డిలు క్షమాపణ చెప్పాలని లేనిచో ట్రాన్ జెండర్లు అందరు కలిసి కలిసి బి ఆర్ఎస్ నేతల ఇండ్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క, సీతామాలక్ష్మి, లాస్య, సుష్మ, అనిత శ్రీ,, శ్రీ వర్ష, గాయత్రి, అపరంజి, శుభానంద్, తన్విక, హన్విక, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల తిరుపతి రెడ్డి




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 28, అక్షరం న్యూస్**

సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను శుక్రవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహిఒచారు. హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలలో 41 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్ష స్థానానికి మేకల తిరుపతి రెడ్డి, పడాల శ్రీరాములు పోటీపడగా మేకల తిరుపతి రెడ్డి 31 ఓట్లతో అధ్యక్షుడు గా విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా బోయిని భూమయ్య, ఉపాధ్య క్షులుగా అవునూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా సామల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారిగా చీకటి సంతోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా బొబ్బిలి శ్యాం, లైబ్రరీ కార్యదర్శిగా గుర్ల వెంకటేష్, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా పబ్బతి లక్ష్మి కాంతరెడ్డి, భూసారపు బాలకిషన్ ప్రసాద్, మాదూరి ఆంజనేయులు, ఆలూరి శ్రీనివాస రావు, ఆకారపు సర్వోత్తమ్ రెడ్డి, టీకే సత్యనారాయణ, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జోగుల రమేష్, ఆవుల శివకృష్ణ, ఆరెల్లి రాము, వంగల యుగేందర్ రెడ్డి, రుద్రారపు నరసయ్య, దొడ్డిపల్లి సూర్యనారాయణ లను ఎన్నుకున్నారు. పడాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించారు.

# వైరా లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/ వైరా 28 (అక్షరంన్యూస్)**



వైరా పట్టణం నందు స్థానిక మజీద్ లో ఉపవాస ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని పాల్గొన్న ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ముస్లిం సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు ఉపవాసాలు (రంజాన్) మరియు ప్రార్థనలు ఇస్లాం మతంలో చాలా ముఖ్యమైనవి. ఈ నెలలో, ముస్లింలు సూర్యోదయం నుండి సూర్యా స్తమయం వరకు ఉపవాసం పాటిస్తారు, ఇది దైవిక అనుగ్రహం మరియు ఆత్మవిమర్శకు సహాయపడుతుంది. రంజాన్ ఉపవాసాల విశిష్టత: భక్తి మరియు దైవిక అనుగ్రహం:రంజాన్ నెలలో ఉపవాసం పాటిస్తూ, ముస్లింలు దేవునికి మరింత దగ్గరవుతారు మరియు ఆయన అనుగ్రహం పొందుతారు. ఆత్మవిమర్శ మరియు పవిత్రత: ఉపవాసం ద్వారా, ముస్లింలు తమను తాము నియంత్రించుకోవడానికి, ఆత్మవిమర్శ చేసుకోవడానికి మరియు పాపాలనుండి దూరంగా ఉండడానికి ప్రయత్నిస్తారు. దాతృత్వం మరియు సామాజిక బాధ్యత: ఉపవాసం సమయంలో, ముస్లింలు పేదలకు సహాయం చేయడానికి మరియు సమాజంలో మంచి పనులు చేయడానికి ప్రోత్సహించబడతారు. ప్రార్థన మరియు ధ్యానం:రంజాన్ నెలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు మరియు దేవునితో మరింత సమయం గడుపుతారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, జైపాల్, రాంపూడి రోశయ్య, దొడ్డ పుల్లయ్య, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, మరియు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ కమిటీ పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు అనుబంధ సంఘాల నేతలు పాల్గొన్నారు...



## ప్రశంస పత్రం అందుకున్న మారెళ్ళ శ్రీనివాస్

**ఓదెల/ పెద్దపల్లి మార్చి 28(అక్షరం న్యూస్)**



ఓదెల మండల. మల్లికార్జున మహిళ సమస్య సంఘములో సీసీగా పనిచేస్తున్న మారెళ్ళ శ్రీనివాస్ కు ప్రశ్నంస పత్రం నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్ చేతుల మీదుగా అందుకున్నారు స్థానిక వివరాలకు వెళ్తేహైదరాబాదులో సెర్ప్ ఉద్యోగులకు శిక్షణపలు రంగాలపై అధ్యయనం ప్రశంస పత్రాలు అందించారు ఈ సందర్భంగాదెల గ్రామీణ పేదరిక నిర్మూల సంస్థలో పనిచేసే ఉద్యోగులకు రానున్న రోజుల్లో సంస్థను మరింత ముందుకు తీసుకెళ్ళుటకు పలు ప్రత్యేక రంగాలపై ప్రత్యేక శిక్షణను నిర్వహించారు.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ( సేర్ప్) రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో మహిళా సభ్యులను వారు స్వంతహగా గ్రామీణ ప్రాంతాలలో కుటీర పరిశ్రమలు మరియు చిన్న పార్టీ సంస్థలను లేక సేవా కార్యక్రమాలను చేసే విధంగా వారికి అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకొని పరిశ్రమలను ఏ విధంగా ప్రారంభించుకోవాలి అనే అంశం మీద సెర్ప్ సీఈఓ నిర్వయించి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఇద్దరు ఏపిఎం లు ఇద్దరు సీసీలను ఎంపిక చేసి వారికి హైదరాబాద్ యూసుఫ్ గూడ లో ఉన్నటువంటి దేశంలో ఒకటైన ఎన్ఐఎంఎస్ఎంఈ శిక్షణ కేంద్రంలో ఐదు రోజుల శిక్షణను ఇప్పించడం జరిగింది. పెద్దపెల్లి జిల్లా నుండి సీసీలు మారెల్లశ్రీనివాస్, రాజ్ కుమార్, ఏపిఎంలు పోచం, గీత లను ఎంపిక చేయడం జరిగింది. శిక్షణ చివరి రోజున ప్రశంస పత్రాన్ని నాన్ ఫామ్ డైరెక్టర్ జాన్సన్ ప్రశంస పత్రాన్ని ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూల సంస్థను మరింత అభివృద్ధి చేసే దశలో ముందడుగు వేస్తున్న తరుణంలో రానున్న రోజుల్లో మరింత ముందుకు సాగుతున్న వ్యవస్థలో భాగంగా ఈ శిక్షణ ఎంతో ప్రాముఖ్యతతో చోటుచేసుకుందని శిక్షణకు వెళ్లిన పెద్దపల్లి జిల్లా ఓదెల మండల సెర్ప్ సంస్థ సీసీ మారెళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈనెల 24 నుండి శుక్రవారం వరకు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రభుత్వం అధికార యంత్రాంగం తమకు సంస్థ ముందడుగు వేయుటకు మార్గం చూపుటకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# దేశం కోసం , ధర్మం కోసం , సంస్కృతి కోసం

### పతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చిన..

### ఖమ్మం జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)**



ఖమ్మం : భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో 37వ డివిజన్లో విశ్వా వసునామ నూతన సంవత్సర ప్రసాద సామాగ్రిని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు చేతుల మీదుగా ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ దేశం కోసం , ధర్మం కోసం , సంస్కృతి కోసం పతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు . జిల్లా అధికార ప్రతినిధి మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా 37వ డివిజన్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని ఇందులో భాగంగా ఉగాది ప్రసాదం ప్రతి సంవత్సరం కూడా ఉగాది ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతున్నదని అన్నారు . ప్రజలు నూతన సంవత్సరంలో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో ఉండాలని , అధర్మానికి వ్యతిరేకంగా పోరాడే భారతీయ జనతా పార్టీని బలపరచాలని కోరడం జరిగినది . ఈ ప్రసాద పంపిణీ కార్యక్రమంలో మందడపు సుబ్బారావు , భాజపా సీనియర్ నాయకులు రుద్ర ప్రదీప్ , జిల్లా ఉపాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్ , జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి మంద సరస్వతి , నాయకులు పిల్లలమర్రి వెంకట నారాయణ , దీకొండ శ్యాంసుందర్ , బండారు శ్రీనివాసరావు ధారాశ్యాము , వసుమతి సంతోష్ , వల్లాల విశ్వేశ్వరరావు , శేష ఫణి కుమార్ శర్మ , మల్ల మృత్యుంజయ రావు , కొంకిమళ్ళ మృత్యుంజయ రావు , స్వర్ణ సుందరి , పసుమర్తి సంతోష్ , శాసనాల సాయిరాం , 1 టౌన్ నగర అధ్యక్షులు గడీల నరేష్ , పొట్టి మూర్తి జనార్దను తదితరులు పాల్గొన్నారు .

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్

### శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝాలి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి శుక్రవారం ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గారు ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సిహెచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి. రవీందర్ కుమార్ - 1850, ఏ ఆర్ ఎస్ఐ లు కె. రాజయ్య, అహ్మద్ అలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ -2389 లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరిటెండ్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ కు రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



చొప్పదండి క్యాంపు కార్యాలయంలో మండలంలోని 81 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు అందచేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ అధికారులు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో చొప్పదండిలో ఇఫ్తార్ విందు

**హాజరు అయిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**




చొప్పదండి /కరీంనగర్,మార్చి 28 (అక్షరం న్యూస్)

చొప్పదండి మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అయినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు పవిత్ర మాసమైన రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవడమే కాకుండా కఠిన ఉపవాస దీక్షలను పాటించడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో హిందూ ముస్లిం కుటుంబాలు సోదర భావంతో కలిసిమెలిసి ఒకే కుటుంబ సభ్యుల్లా ఉంటారని, ఇటువంటి మంచి పరిణామం దేశ సమైక్యతకు అద్దం పడుతోందన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


## అర్హులందరికి రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**సొసైటీ చైర్మన్: ఏగుల నర్సింలు**




కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి /మార్చి 28/ అక్షరం న్యూస్: అర్హులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని సొసైటీ చైర్మన్ ఏగు ల నర్సింలు డిమాండ్ చేశారు శుక్రవారం ఎ ల్లారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ స హకార సంఘం భవనంలో చైర్మన్ అధ్యక్ష తన సమావేశాన్ని నిర్వహించారుఈ సమా వేశంలో సొసైటీ కార్యదర్శి విశ్వనాథమ్ 1-10-2024 నుండి 28-2-2025 జమా ఖ ర్చులకు చదివి వినిపించారు అనంతరం స భ్యుల సమక్షంలో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పథకము 2 లక్షలు రాని వారికి ఏకకాలంలో ఇవ్వాలని తీర్మానించారుదీర్ఘ కాలిక రుణాలు ఓ టి ఎస్ ను మార్చి31 వ రకు ముగుస్తుందన జూన్ 30 వరకు పొడి గించగలరని ఎన్ ఎన్ సి సి బి అధికారుల కు తెలియజేయాలని వరి ధాన్యం కొనుగో లు కేంద్రాలను మహిళా సంఘాలకు ఇవ్వ కుండా సొసైటీ ద్వారానే నడపాలని అలాగే లింగారెడ్డిపేట్ అడవిలింగాలగోదాములమ రమ్మత్తులు చేసి ప్రహరీ గోడ నిర్మించాలని మహాజనసభలో ఏకగ్రీవంగాతీర్మానించా రు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్మత్తమాల ప్రశాంత్ గౌడ్ డైరెక్టర్ లు రైతు లు సంఘ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొ న్నారు.

# చొప్పదండిలో వారం రోజులపాటు పని చేయని బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు




- **మార్చి 21 శుక్రవారం నుంచి మార్చి 28 శుక్రవారం సాయంత్రం వరకు పని చేయని బీఎస్ఎన్ ఫైబర్ నెట్ సేవలు**
- **మార్చి 28 శుక్రవారం సాయంత్రం నుంచి తిరిగి పునరుద్ధరణ అయిన బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు**
- **తెలంగాణా ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం ఆన్ లైన్ చేసుకునేందుకు అవకాశం కల్పించిన రాజీవ్ యువ వికాసం పథకం ఆన్‌లైన్ చేసుకునేందుకు ఇబ్బంది పడ్డ ప్రజలు**

చొప్పదండి /కరీంనగర్,మార్చి 28 (అక్షరం న్యూస్ )

చొప్పదండిలో వారం రోజులపాటు బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు నిలిచి పోయాయి.మార్చి 21 శుక్రవారం నుంచి మార్చి 28 శుక్రవారం సాయంత్రం వరకు పని చేయని బీఎస్ఎన్ ఫైబర్ నెట్ సేవలు నిలిచి పోయాయి.మార్చి 21 వ తేదీ శుక్రవారం రోజున సాయంత్రం చొప్పదండి పట్టణం లో ఆకస్మాటత్తుగా కురిసిన అధిక వర్షం వలన శుక్రవారం రాత్రి నుంచి బీఎస్ఎన్ఎల్ నెట్ సేవలు నిలిచిపోయాయి. మార్చి 22 వ తేదీ శనివారం రోజున ఉదయం యధావిధిగా వివిధ రకాల దుకాణములు, ఆఫీసులు, మీసేవ కేంద్రాలు, పోస్ట్ ఆఫీస్ వారు వారి వారి పనులలో భాగంగా ఇంటర్ నెట్ ని, లీజ్.డ్ లైన్, ఐఎస్.డీ లైన్ ఇంటర్ నెట్ సేవలను ఓపెన్ చేయగా ఆ యొక్క సేవలు రాక వివిధ రకాల వర్గాల వారు ఇబ్బంది పడ్డారు. అయితే ముందు రోజు కురిసిన వర్షానికి ఎక్కడో ఒక దగ్గర కేబుల్ వైర్ తెగి ఉంటుంది అనుకున్నారు. అయితే మార్చి 24 వ తేదీ సోమవారం రోజున కూడా ఇంటర్ నెట్ సేవలు రాకపోవటంతో వివిధ రకాల వర్గాల వారు, బీఎస్ఎన్ఎల్ ఫైబర్ ఇంటర్నెట్ ని వినియోగిస్తున్న వినియోగదారులు సంబంధిత టెక్నీకల్ సిబ్బందకి ఫోన్ చేయగా వర్షం వల్ల నెట్ సేవలు నిలిచి పోయాయి అని అన్నారు. చివరికి మార్చి 28 శుక్రవారం సాయంత్రం నుంచి తిరిగి బీఎస్ఎన్ఎల్ ఫైబర్ నెట్ సేవలు పునరుద్ధరణ అయినాయి. అయితే ఈ వారం రోజుల పాటు బీఎస్ఎన్ఎల్ కేబుల్ నెట్ ని వినియోగిస్తున్న వివిధ రకాల షాపుల వారు, ఆఫీస్ ల వాళ్ళు, పోస్ట్ ఆఫీస్ వాళ్ళు నెట్ రాకపోవటంతో ఇబ్బంది పడ్డారు. ఈ యొక్క షాపులకి, ఆఫీస్ లకి వచ్చే ప్రజలు, వినియోగదారులు నెట్ సేవలు రాకపోవటంతో సేవలను పొందలేకపోయారు.

అయితే కొందరు మాత్రం నెట్ రాకపోవటంతో వారి యొక్క మొబైల్ ఫోన్ ల లోని నెట్ ని హాట్ స్పాట్ ఉపయోగించి వైఫై ద్వారా, ఫోన్ నుంచి యూఎస్బీ కేబుల్ ఉపయోగించి నెట్ ను వాడుకున్నారు. అయితే ఈవిధంగా ఉపయోగించిన నెట్ ఎక్కువ స్పీడ్ లేకపోవటం వలన వివిధ రకాల వెబ్ సైట్ లు ఓపెన్ కాకపోవటం వలన ప్రజలు ఇబ్బంది పడినారు. అంతే కాకుండా వారి వారి ఫోన్ లలో ఉపయోగించే 1 జీభీ, 2 జీభీ కేపాసిటీ నెట్ తొందరగానే అయిపోవటంతో ఇబ్బంది పడ్డారు. అయితే తెలంగాణా ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం ఆన్ లైన్ చేసుకునేందుకు అవకాశం కల్పించిన రాజీవ్ యువ వికాసం పథకం ఆన్ చేసుకునేందుకు మొబైల్ నెట్ ద్వారా వెబ్ సైట్ లు ఓపెన్ కాకపోవటం వలన ప్రజలు ఇబ్బంది పడ్డారు. తిరిగి మార్చి 28 శుక్రవారం సాయంత్రం నుంచి బీఎస్ఎన్ఎల్ నెట్ సేవలు పునరుద్ధరణ జరగటంతో మళ్ళీ బీఎస్ఎన్ఎల్ నెట్ సేవలు కొనసాగాయి.అయితే భవిష్యత్ లో మళ్ళీ ఇటువంటివి అనగా వర్షం లు పడ్డప్పుడు ఏదయినా జరిగితే నెట్ సేవలు త్వరగ తిరిగి పునరుద్ధరణ చేయాలని చొప్పదండి ప్రజలు కోరుతున్నారు.

# బ్రాహ్మణకుంట కుంట చెరువు శిఖం భూమి కబ్జాపై ప్రజా భవన్ హైదరాబాద్ లో పిర్యాదు

**ఫిర్యాదు చేసిన ఏఐఎఫ్.బీ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్**

చొప్పదండి కరీంనగర్ 28 అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి పట్టణ కేంద్రంలో ని బ్రాహ్మణకుంట కుంట చెరువు శిఖం భూమికి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ చెరువు లోపలనే హద్దులు పెట్టారు. ఇరిగేషన్ అధికారులు

తప్పుడు రిపోర్టులు ఇవ్వడంతో పాటు, భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి ఎన్వోసీలు ఇస్తున్న నీటిపారుల శాఖ కొత్తపల్లి డివిజన్ ఏఈ రఘురామ్, డిఈ, ఈఈ లను సస్పెండ్ చేయాలనీ, బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి ఎస్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలని అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బండారి శేఖర్ మాట్లాడుతూ చొప్పదండిలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమి యథేచ్ఛగా కబ్జాకు గురవుతుందనీ అనేకసార్లు రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఇచ్చిన పట్టించుకోవడం లేదనీ పైగా భూ కబ్జాదారులకు అన్ని రకాలుగా రెవిన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు అండగా ఉంటున్నారని విమర్శించారు. బ్రాహ్మణకుంట చెరువులోనే ఎస్టీఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించటం దుర్మార్గమని అన్నారు. రాష్టంలో ఎక్కడ కూడా చెరువులోనే ఎస్టీఎల్, బఫర్ జోన్ హద్దులు పెట్టడం కేదాని కానీ చొప్పదండి లో నీ బ్రహ్మణికుంట కు మాత్రం చెరువులో పెట్టడం సిగ్గు చెటని




విమర్శించారు. నీటిపారుదల , రెవిన్యూ అధికారులు డబ్బులకు అమ్ముడుపోయారని విమర్శించారు. బ్రాహ్మణకుంట శిఖం భూమి పక్కనే పట్టా భూమిని చూపుతూ దీని పక్కనే బ్రాహ్మణకుంట చెరువు శిఖం భూమి లో ప్లాట్ల విక్రయాలను జరుపుతున్నారని నీటిపారుదల శాఖ ఏఈ, డిఈ, ఈఈ లకు పిర్యాదు చేసిన పట్టించుకోకుండా రియల్ ఎస్టేట్ మాఫియా చేస్తున్న కబ్జాదారులతో కుమ్మక్కై ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ చెరువు శిఖంలోనే నిర్ణయించడం సిగ్గుచేటని విమర్శించారు. దీన్నిబట్టి చూస్తే చెరువు శిఖం కబ్జా చేసిన కబ్జాదారులతో ఏఈ, డిఈ, ఈఈలు కుమ్మక్కయ్యారు. వీరు ముగ్గురు దాదాపు గత నాలుగు లేదా ఐదు సంవత్సరాల నుండి వారు చూస్తున్న ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు చేస్తూ అడ్డగోలుగా ఆదాయానికి మించి డబ్బులు సంపాదించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నీటిపారుదల శాఖ నుండి ఏఈ, డిఈ, ఈఈ లు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ రిపోర్టు ఇచ్చేముందు ప్రభుత్వ నిబంధనలు ఏవి పాటించలేదని స్పష్టంగా కనబడుతుంది. కబ్జాదారులకు రియల్ ఎస్టేట్ చేసుకునేవారికి అనుకూలంగా రిపోర్టు ఇవ్వడం జరిగిందని, నీటిపారుదల శాఖ ఇచ్చిన తప్పుడు రిపోర్టులతో కబ్జాదారులు చెరువు శిఖం భూములను కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. చెరువు శిఖం భూములను కాపాడాల్సిన నీటిపారుల శాఖ ఏఈ, డిఈ, ఈఈ అధికారులే కబ్జాదారులతో కుమ్మక్కై కబ్జాలకు సహకరిస్తూ రియల్ ఎస్టేట్ చేసుకోవడానికి అన్ని రకాల సహకారాలు చేస్తున్నారు. వీరి పైన విజిలెన్స్ అధికారులతో సమగ్ర విచారణ చేసి తక్షణమే సస్పెండ్ చేయాలని కోరుతున్నాము. చెరువు శిఖం భూమి 3 ఎకరాలు కబ్జాకు గురయింది. దీని వెనక దాదాపు 11 కోట్ల రూపాయలు చేతులు మారినట్లుగా తెలుస్తున్నదని. ఏఈ, డీఈ, ఈఈపై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ లోని ప్రజాభావాన్లో పిర్యాదు చేశాను. చొప్పదండి పట్టణంలోని బ్రాహ్మణకుంట కుంట శిఖం భూమికి రీ సర్వే నిర్వహించి కుంట శిఖానికి హద్దులు నిర్ణయించి, ఎఫ్ టి ఎల్, బఫర్ హద్దులు నిర్ణయించాలని, చెరువు శిఖం భూముల ఎవరైనా నిర్మాణాలు చేస్తే నిర్మాణాలను కూల్చివేయాలని, చెరువు కబ్జాదారుల నుండి కాపాడాలని డిమాండ్ చేస్తున్నామని బండారి శేఖర్ అన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 28 (అక్షరంన్యూస్)

ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా తల్లాడ పట్టణం నందు మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ తల్లాడ: ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేకమైన ప్రార్థన లో పాల్గోని, ముందుగా పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన కాపా సుధాకర్ గారు .అనంతరం ఈ ఇఫ్తార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధాకర్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో 30 రోజులు ఒక్కపొద్దులు (ఉపవాస దీక్షలు)ముస్లిం సోదరులు సోదరీమణులు ఉండి ప్రతిరోజు నమాజులు చేస్తూ ఆ అల్లాను



నిరంతరం ప్రార్థిస్తూ ఈ రంజాన్ మాసంలో సమాజంలో ప్రజలందరూ బాగుండాలని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని చెప్పడం జరిగింది. తల్లాడ మసీదు కమిటీ మరియు పెద్దలు శాలువాతో కాపా సుధాకర్ ని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీను ని,



ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కుమార్ ని తల్లాడ మజీద్ కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ షేక్ మస్తాన్, నాయబ్ సదర్ షేక్ మీరాజ్, షేక్ మజార్, ముస్తఫా, జమాల్, అంజయ్య , ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కీర్తిశేషులు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్ర ఆవిష్కరణ..

- కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మట్టా రాగమయి..
- భారీ బైక్ కార్లతో ర్యాలీ...
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని
- విజయవంతం చేయాలి కోరుతూ.. పిలుపునిచ్చిన తల్లాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మార్చి/తల్లాడ 28 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో కీ" శే" కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి నివాసం వద్ద జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ 29.03.25 శనివారం బిల్లుపాడు గ్రామంలో జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ కు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు

డాక్టర్ మట్టా దయానంద్ కుమార్ ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. తల్లాడ మండలం ఏడు వెంకటగిరి గ్రామ ప్రజలు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమాన కార్యకర్తలు జక్కంపూడి అభిమానులు బైక్ భారీ కార్లతో వైరా మండలం స్టేజి పినపాక నుంచి తుమ్మల నాగేశ్వరరావు ని రిసీవ్ చేసుకుని అక్కడ నుంచి బైక్ ర్యాలీతో కార్లతో తల్లాడ లోని జివిఆర్ గార్డెన్ నుంచి తుమ్మల నాగేశ్వరరావు ని ఘన స్వాగతం పలుకుతూ బిల్లుపాడు గ్రామానికి తీసుకువచ్చి కృష్ణమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన అనంతరం వారి చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సభలో మండల కాంగ్రెస్ నాయకులు అందరూ మాట్లాడుతూ జక్కంపూడి కృష్ణమూర్తి ని గుర్తు చేసుకుంటూ వారు చేసిన పనులను ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేస్తూ వారు ప్రజల మధ్య లేకపోవడం ఎంతో బాధాకర విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల ప్రజానీకం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ భారీ ఎత్తున ఈ సభలో పాల్గొని జక్కంపూడి కృష్ణమూర్తి కి ఘన నివాళులు అర్పించి ఈ సభను విజయవంతం చేయవలసిందిగా తెలియజేస్తున్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం....

- ప్రతి పండుగను అధికారికంగా జరిపిన కేసీఆర్
- ఒక్క క్షణం ఆలోచన మారిపోతే అనేక అనర్థాలు
- ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలె
- ఇఫ్తార్ విందులో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



పెద్దపల్లి ప్రతినిధి మార్చి 28 అక్షరం న్యూస్

మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని, రంజాన్ పండుగ వస్తే వరుసలతో పిలుచుకునే సంస్కృతి ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని మజీద్ ఏ కౌసర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎండీ జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఇక్కడ జీవిస్తామని గొప్పగా ఆలోచన చేసిన కేసీఆర్ హిందు, ముస్లిం, క్రిస్టియన్ పండుగలను అధికారికంగా నిర్వహించి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండుగకు కానుకలు అందజేసి పండుగలను ఘనంగా నిర్వహించారన్నారు. అయితే ఒక్క క్షణం మన ఆలోచన మారిపోవడం వల్ల అనేక అనర్థాలు చూస్తున్నామని, రంజాన్ పండుగ వచ్చిందనే తోఫాలు అందించే సంస్కృతి గురించే మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్పగా ఉండాలంటే పండుగలను గొప్పగా జరుపుకోవాలంటే ప్రభుత్వ సహాకారం అవసరమని ఈ ప్రభుత్వం గుర్తించాలన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలని, వచ్చే రంజాన్ మాసంలోనైనా ప్రభుత్వ కానుక అందించాలన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మతకలహాలు వస్తాయని, హైదరబాద్ అల్లకల్లోలం అవుతుందని, నక్సలిజం పెరుగుతుందని తెలంగాణాను అడ్డుకున్నారని, కానీ అడ్డుకునోళ్లే నివ్వేరపోయేలా పదేళ్లపాటు కేసీఆర్ గొప్పగా పాలన అందించారని ఆయన అన్నారు. కేసీఆర్ ఆలోచన, ఆయన పాలన ఏ విధంగా ఉండేదో ప్రతి ఒక్కరికి ఈనాడు అర్థం అయిందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరీసోదరులకు రంజాన్ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి..
- ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్ గా ఉండేలా చర్యలు.
- జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్ లో ఉన్న సభ్యులు యాక్టివ్ గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు.రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్పించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్ గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. శివ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్.వి. ఆదిత్య, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి..

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి పురంధర్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ముస్లిం, క్రైస్తవ, సిక్, బౌద్ధులు, జైనులు, పార్సికులు వర్గాలకు చెందిన మైనారిటీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు.

రాజీవ్ యువ వికాసం పథకం క్రింద మైనారిటీస్ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు.

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత మైనారిటీ నిరుద్యోగ యువత https://tgobmms.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మొబైల్ నెంబర్ 97040-03002 నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

- మాస్ కాఫీయింగ్ కు తావులేకుండా రంగం లోకి ఫ్లయింగ్ స్కాడ్ లు
- మండల విద్యాధికారి: ఏ వెంకటేశం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చ్ 28/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో పదవ తరగతిపరీక్షలు ప్రశాంతంగా జరుగు తున్నాయని మండల విద్యాధికారి ఏ వెంక టేశం శుక్రవారం ఓ ప్రకటనలోతెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవా రం ఫిజికల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ఎటువంటిమాస్ కాపీయింగ్ కు తా వు లేకుండాశుక్రవారం యూసుఫ్ ఫ్లయింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలను సందర్శించారని తెలిపారు రెసిడెన్షియల్ పాఠశాలలో 216 మంది బాలికల ఉన్నత పాఠశాలలో 238 మంది మోడల్ స్కూల్ లో 250 మంది వి ద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలి పారు ఎటువంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారని తెలిపారు

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘాలు పనిచేయాలి

- మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి
- రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి
- సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి



కరీంనగర్/చిగురుమామిడి/ మార్చి 28 (అక్షరం న్యూస్)

సహకార సంఘాలు రైతుల సంక్షేమానికి పని చేస్తూ రైతులకు సేవలందించాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి అన్నారు.చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అర్థ వార్షిక మహాసభ చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రబీ సీజన్ లో రైతులు కష్టించి పండించిన వరి పంట తూకం వేయడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, గ్రామంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే మంత్రి దృష్టికి వెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రైతుల పరస్పర సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి చెందుతుందని,రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఇప్పటికే సహకార సంఘాల ద్వారా రైతులకు పలు సేవలు అందిస్తున్నామని,ప్రైవేటుకు దీటుగా రైతులకు పెట్రోల్,డీజిల్ అందిస్తున్నామన్నారు.రైతులకు పంట రుణాలు,విత్తనాలు,ఎరువులు,ధాన్యం విక్రయించే వరకు సంఘం ద్వారా రైతులకు సేవలందిస్తుందన్నారు.త్వరలో గోదాం నిర్మాణం ఏర్పాటుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రైతులకు మరిన్ని సేవలందిస్తామని చైర్మన్ రమణారెడ్డి పేర్కొన్నారు.వీలైనంత త్వరలోనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని చైర్మన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,ముద్రకోల రాజయ్య,చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి,పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,అందె స్వామి,కూతురు రవీందర్ రెడ్డి,చాడ శ్రీధర్ రెడ్డి,డిసిఓ ఆఫీస్ సీనియర్ ఇన్స్పెక్టర్ డి వనజ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తాం

**ఎస్పై: బొజ్జ మహేష్**

**ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో పోలీ స్ కళాబృందంతో విద్యార్థులకు అవగాహ న కార్యక్రమం**




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 28/అక్షరం న్యూస్: మైనర్లు వాహనాలను నడి పితే ఉపేక్షించేది లేదని తల్లిదండ్రులపై కేసు లు నమోదు చేస్తామని ఎస్సై బొజ్జ మహే ష్ హెచ్చరించారు శుక్రవారం ట్రైబల్ వెల్ఫే ర్ పాఠశాలలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆ దేశాల మేరకు పోలీస్ కళాబృందంచే అవ గాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు కా ర్యక్రమములో భాగంగా ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ వేసవి సెలవులలో ఇంటికి వెళ్ళినప్పుడు అపరిచిత వ్యక్తుల తో (గుడ్ టచ్ బాడ్ టచ్) విషయంలో జా గ్రత్తగా ఉండాలని విద్యార్థులు చెరువుల కు ఈతకు వెళ్లి ప్రాణాలమీదికి తెచ్చుకోరా దని సూచించారు వేసవి సెలవుల్లో జరిగే దొంగతనాలను నివారించాలని అత్యవసర సమయంలో 100 నెంబర్ కి కాల్చేయడం మరిచిపోవద్దని సోషల్ మీడియా నందు జాగ్రత్తగా ఉండాలని విద్యార్థినిలకు తెలి పారు మహిళల కోసం ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందని అన్నారు అ త్యవసర సమయంలో షీ టీం నంబర్ 871 2686094, సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెం బర్ 1930 ను వినియోగించుకోవాలని సూ చించారు ద్విచక్ర వాహనాలు నడిపే తల్లి దండ్రులకు రోడ్డు భద్రత నియమాలు పా టించేలా విద్యార్థులు సూచించాలని తెలి పారు మైనర్లు డ్రైవింగ్ చేయరాదని మాద కద్రవ్యాల బారిన పడకూడదనీ సూచించా రు. ఎస్ఐ కళా బృందసభ్యులు ప్రభాకర్ సాయిలు షీ టీం బృందసుప్రజ శ్రీనివాస్పాఠశాలఅధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు..

# వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లిం ల నిరసన



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 28/అక్షరం న్యూస్: వక్ఫ్ సవరణ బిల్లు 20 24 కు నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం (జుమ్మతులు విదా) రోజున ఎల్లారెడ్డి పట్ట ణ కేంద్రంలో ముస్లిం సోదరులు చేతికి నల్ల బ్యాడ్లు ధరించి తమ నిరసన వ్యక్తం చేశా రు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బో ర్డ్ పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు ఎల్లారెడ్డి మస్జిదుల అధ్యక్షుడు షేక్ గయాజుద్దీన్ జమియతే ఉలుమా ఎ ల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు అబుద్ బిన్ స యీద్ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ని ర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ బిల్లు ముస్లింల మస్జిదులు ఈ ద్గాలు మదర్సాలు దర్గాలు ఖాంఖాలు స్మ శాన వాటికలతో పాటు ధార్మిక సంస్థలను కేంద్ర ప్రభుత్వం ముస్లింల నుండి లాక్కు నేందుకు ఉద్దేశించిన కపట కుట్రగా పేర్కొ న్నారు ఈ కార్యక్రమంలో జామియతె ఉలు మ డివిజన్ సెక్రెటరీ అడ్వైసర్ ముఫ్తీ సిరా జ్ సాహబ్ సదర్ మస్జిద్ కమిటీ షేక్ మొ హియొద్దీన్ కాజా పాషా తౌహీద్ అహ్మద్ షేక్ ముజీబొద్దిన్ సఖవథ్ అలి రఫీక్ ల్యా కత్ అలి మహమ్మద్ జలాల్ గఫార్ తదిత రులు పట్టణ కేంద్రానికి చెందిన ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన దళిత సంఘం నాయకులు



కరీంనగర్ చిగురుమామిడి మార్చ్ 28(అక్షరం న్యూస్)

అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం కు సహకరించిన బీసీసంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను చిగురుమామిడి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు అందే మేకల పరశురాములు , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అందే సురేష్, సుందరగిరి, రేకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, గాదపాక సునీల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మిట్టపల్లి ఆదర్శ్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జిల్లెల రమేష్, కాంగ్రెస్ నాయకులు రామంచ కాత తిరుపతి తదితరులు ఉన్నారు.

# స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్‌ను పరామర్శించిన మిత్ర బృందం

**20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత**



కాల్వ శ్రీరాంపూర్ పెద్దపల్లి జిల్లా మార్చి 28 అక్షరం న్యూస్‌బీ

.. పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని శుక్రవారం స్వ గ్రామం. చిన్న రాజు పల్లి లో ఆయన కుటుంబాన్ని 199 8.. 99. జెడ్ పి ఎస్ ఎస్ కాల్వ శ్రీరాంపూర్ నందు చదివిన పదవ తరగతి మిత్ర బృందం పరామర్శించారు. ఇటీవల జనవరి 4న రోడ్డు ప్రమాదంలో కుడి కాలును కోల్పోయిన బందెల రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక భరోసా అందిస్తూ మిత్రబృందం 20వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ ద్వారా సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని భరోసాన్ని కల్పిస్తూ అభిప్రాయం వ్యక్తం చేశారు. మిత్ర బృందం తంగళ్ళపల్లి ప్రవీణ్. ఎస్ రవి. కత్తుల రాజేందర్ కానుగంటి రాజేందర్ అల్లముల దేవేందర్ యాదవ్ . ఆర్ శ్రీనివాస్. ఓ లాల. రాజేందర్. బండారి చంద్రకళ మోసం నిర్మల మిత్రబృందం అందరి సహకారంతో వీరి కుటుంబానికి అందించారు.

# రేసు నుంచి సల్మాన్‌ఖాన్ అవుట్

**అట్లీతో అల్లుఅర్జున్ సినిమా**



అట్లీతో ఇప్పట్లో మూవీ చేయడం లేదని స్పష్టం చేశారు. అది భారీ బడ్జెట్ సినిమా అని అందుకే ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నామని చెప్పారు. కానీ భవిష్యత్తులో కచ్చితంగా అట్లీతో సినిమా ఉంటుందని అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రకటనతో బన్నీ అభిమానుల్లో కొత్త చర్చ మొదలైంది. సల్మాన్ ఖాన్ తో ప్రస్తుతం సినిమా లేనందున అట్లీ అల్లు అర్జున్ కాంబోలో సినిమా సెట్స్ పైకి వెళ్తుందన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నిజానికి బన్నీ పుష్ప తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాల్సి ఉంది. అయితే అది భారీ బడ్జెట్ మైథలాజికల్ మూవీ కావడంతో మూవీ పట్టాలెక్కేందుకు ఇంకా టైం పట్టే ఛాన్సుంది. ఈ గ్యాప్‌లో అట్లీతో మూవీ చేయాలని అల్లు అర్జున్ భావిస్తున్నట్లు సమాచారం. అట్లీ, అల్లు అర్జున్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాకు ఇప్పటికే కథ ఓకే అయిందని, త్వరలోనే అఫీషియల్ అనౌన్స్ మెంట్ ఉండే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఉగాది రోజున దీనికి సంబంధించి క్లారిటీ వచ్చే ఛాన్సుంది. ఒకవేళ వీరిద్దరి కాంబోలో సినిమా వస్తే పాన్ ఇండియా రేంజ్ లో మరో హిట్ పక్కా అని బన్నీ ఫ్యాన్స్ అంటున్నారు.

# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం..









- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి..
- టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి..
- జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ కూసుమంచి, మార్చి 28 (అక్షరంన్యూస్)

విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని,మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు.

చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

విద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు.

విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు.

జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.


ఈ సందర్భంగా వివిధ అంశాలలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







# ఈ వెస్ట్ సేకరణ కేంద్రం ను ప్రారంభించిన మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ షఫీయుల్ల అహ్మద్..



- రీసైక్లింగ్ తో భూమిని రక్షిద్దాం...
- భావితరాల భవిష్యత్తును కాపాడుదాం...
- 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరం బోనకల్ క్రాస్ రోడ్డు లో చార్డ్ సంస్థ హల్లాడిక్ రీసైక్లింగ్ పేరుతో ఈ వెస్ట్ సేకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు . దీనిని ప్రారంభించడానికి ముఖ్యఅతిథిలుగా మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్ షఫీయుల్ల అహ్మద్ , 24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి లు పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవలే కాలంలో ప్లాస్టిక్ తర్వాత పర్యావరణానికి ఎక్కువ హాని కలిగించేవి నిరుపయోగంలో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థలు .సరియైన శాస్త్రీయ మైన విధానంలో రీసైక్లింగ్ చేసే వ్యవస్థ లేకపోవడంతో కుప్పగా మారి భూమి , గాలి , నీరు కాలుష్యం బారినపడి వనరులు (మూలకాల) కొరత ఏర్పడుతుందని తెలియజేశారు . ఇలాంటి తరుణంలో ఇంత మంచి ప్రాజెక్టును తీసుకువచ్చినందుకు సంస్థ నిర్వాహకులను అభినందించారు . పాడైపోయిన పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పునర్వినియోగం లేదా రద్దు పరచడం జరుగుతుంది . రీసైక్లింగ్ లో భూమిని , పర్యావరణాన్ని పరిరక్షించడం . భావితరాలకు భవిష్యత్తును అందించడం . పర్యావరణంకు హాని కలిగించే నిరుపయోగంలో ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులను ఇళ్లల్లో ఉంచుకోవడం వల్ల వాటి నుండి రసాయనాలు విడుదలయి వివిధ రోగాలను కలిగించే అవకాశం ఉంటుందని అన్నారు . అవి భూమిలో కలవడం వలన అలాగే గాలిలో కలిసిపోవడం వలన భూగర్భ జలాలు కలుషితమై వివిధ అనారోగ్యాలకు దారితీస్తుందని పేర్కొన్నారు . ఇలాంటి అవంతరాలు జరగకుండా వాటిని సేకరించి శాస్త్రీయ పద్ధతిలో రద్దు పరచడం దానిని రీసైక్లింగ్ అంటారని తెలిపారు . సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ ఇలాంటి కేంద్రాలు భారతదేశంలో 24 రాష్ట్రాల్లో 66 కేంద్రాలు నడుస్తున్నాయి అని , రాబోయే కాలంలో ఏర్పడే కాలుష్యం తగ్గించే కార్యక్రమం చేస్తున్నాం . కావున మాతో కలిసి మీరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో చార్డ్ సంస్థ అధ్యక్షులు సామల బాబు , డెబిప్రిత హల్దార్ సీనియర్ మార్కెట్టింగ్ మేనేజర్ హుళ్ళాడేక్ (కోల్కత) , చార్డ్ సంస్థ వైస్ చైర్మన్ జి. రామనాథం , సెక్రెటరీ పి.ప్రభాకర్ రావు మరియు వివిధ సంస్థల ప్రజలు పాల్గొన్నారు .



# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి టౌన్ 28 అక్షరం న్యూస్

మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు పెద్దపల్లి పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శుక్రవారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్ష ను దాసరి మనోహర్ రెడ్డి గారు విరమింప చేశారు అనంతరం సామూహిక ప్రార్ధన జరిగాయి అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదరా భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు 30 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఇస్తున్నామన్నారు ఈనాటి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు పెద్ద మజీద్ ఇమామ్ సాబ్ మౌలానా అజీ మొద్దీన్ తో పాటు పలువురు ఇమామ్ లు ఇట్టి ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరయ్యారు కార్యక్రమంలో పాల్గొన్న పెద్ద మజీద్ ఇమామ్ ను దాసరి మనోహర్ రెడ్డి సన్మానం చేసారు

ఇంటికి ఇఫ్తార్ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు యంఎ హమీద్, జామా మజీద్ సెక్రటరీ ఆరీఫ్ మాజీ ఏసీపీ హబీబ్ ఖాన్ జమేతే ఇస్లాం అధ్యక్షులు జావేద్ దారుల్ ఖైర్ అధ్యక్షులు సయిాద్ యంఎ మొయిద్ యంఎ హాది జుబేర్ మాసూద్ బేగ్ లతీఫ్ అహ్మద్ రాయల్ రహీం ఖలీల్ మతిన్ బది యొద్దీన్ ఆసిఫ్, రజాక్, మహమూద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు

# పూరీ జగన్నాథ్‌ను రిజెక్ట్ చేసిన హీరోయిన్

**ఆ తర్వాత సినిమాల కోసం ఎదురుచూపులు**



టాలీవుడ్ ఇండస్ట్రీలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ అంటే ఠక్కున గురొచ్చే పేరు పూరి జగన్నాథ్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన బద్రి సినిమాతో సినీరంగంలోకి అడుగు పెట్టారు. 2006లో మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాతో బాక్సాఫఈస్ వద్ద సంచలనం సృష్టించారు. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ చిత్రాలను రూపొందించి.. హీరోయిజం అంటే సరికొత్త అర్థం చెప్పారు. పూరి సినిమాలకు యూత్ లో మంచి క్రేజ్ ఉంటుంది. పూరి జగన్నాథ్ సినిమాల కోసం అభిమానులు, యూత్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. అలాంటి టాప్ డైరెక్టర్ సినిమాలో అవకాశం వస్తే నటించాలని ఎంతో మంది ఆర్టిస్టుల కల. కానీ ఓ హీరోయిన్ మాత్రం పూరి జగన్నాథ్ సినిమా నుంచి ఆఫర్ రిజెక్ట్ చేసిందట. మోడలింగ్ రోజుల్లో ఇండస్ట్రీ గురించి ఏమి తెలియదని.. అప్పుడే పూరి జగన్నాథ్ సినిమాలో ఛాన్స్ వచ్చిందని కానీ ఆ ప్రాజెక్ట్ చేయడానికి ఒప్పుకోలేదని చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. తనే హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు చిత్రపరిశ్రమలో ఒకప్పుడు టామ్ హీరోయిన్ ఆమె. స్టార్ హీరోల సరసన ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. పెళ్లి తర్వాత సైతం కెరీర్ లో రాణిస్తుంది రకుల్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్.. కెరీర్ ఆరంభం, పెళ్లి గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. కాలేజీలో చదువుకుంటున్న రోజుల్లోనే మోడలింగ్ చేశానని.. ఆ సమయంలో తన ఫోటోస్ చూసి కన్నడ సినిమా నుంచి ఆఫర్ వచ్చిందని.. అప్పట్లో తనకు సౌత్ ఇండస్ట్రీ గురించి అంతగా తెలియదని చెప్పుకొచ్చింది. ఆ సినిమా వాళ్లు తన తండ్రికి ఫోన్ చేసి మాట్లాడటంతో గిల్లి సినిమాలో నటించానని.. సినిమా షూటింగ్ వల్ల చదువులో సమస్యలు వచ్చాయని.. ఫస్ట్ మూవీతోనే నటనకు మంచి గుర్తింపు వచ్చిందని చెప్పుకొచ్చింది. ఆ తర్వాత తనకు పూరి జగన్నాథ్ నుంచి కాల్ వచ్చిందని.. దాదాపు 70 రోజులు డేట్స్ అడిగారని.. అందుకు తాను అంగీకరించలేదని తెలిపింది. కాలేజీ ఉందని.. కావాలంటే నాలుగు రోజులు ఇస్తానని చెప్పిందట. సినిమాల్లో ఎన్ని రోజులు వర్క్ ఉంటుందనేది తనకు అప్పట్లో తెలియదని.. ఆయన తన ఇబ్బందిని అర్థం చేసుకున్నారని తెలిపింది. ఆ సమయంలో ఎన్నో ఆఫర్స్ వదులుకున్నట్లు చెప్పుకొచ్చింది.

# రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి ..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి




పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు.

ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత ఎస్సీ నిరుద్యోగ యువత https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకుని హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల ప్రజా పాలన సేవా కేంద్రంలో, పట్టణ ప్రాంతాలలోని అభ్యర్థులు మున్సిపల్ కమీషనర్ /జోనల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి ...





- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలి..
- 6 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన...
- ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మార్చి 28 (అక్షరంన్యూస్)

సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన లిప్రస్థానంలి కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్ గా పని చేస్తున్న డి. బాలాజి, ఈఈ ఆర్ అండ్ బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ గా పని చేస్తున్న పి. రామకృష్ణ, డిఆర్డిఏలో ఈఓ డ్వాక్రాగా పని చేస్తున్న ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్ గా పని చేస్తున్న సిహెచ్. రాధ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు.లి ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు





పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అధికారులు కాలానుగుణంగా మార్పు చెందాలని అన్నారు. ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు, పరిజ్ఞానం నేడు అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609